




PRAJA PRASHNA

# ప్రజాప్రశ్న

RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక

సంపుటి: 5 సంచిక: 229, పేజీలు - 08








మంగళవారం, ఫిబ్రవరి 3, 2026 వెల: 5 రూ/.

హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD




## వేల కోట్లు సంపాదించుకుంటే
# జాతిపిత అవుతారా.?

### - కేసీఆర్‌పై రేవంత్ సెటైర్లు

- అక్రమ మార్గాలు ఎంచుకున్నప్పుడు విచారణ తప్పదని వ్యాఖ్య
- నేటి నేతలకు పదవీ వ్యామోహం పోవడం లేదన్న ముఖ్యమంత్రి
- బీఆర్ఎస్ నేతలు చేయాల్సిన తప్పులన్నీ చేశారని వ్యాఖ్య

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) బీఆర్ఎస్ నేతలు కేసీఆర్‌ను తెలంగాణ జాతిపిత గా అభివర్ణిస్తూ, ఆయనకు నోటీసులు ఇవ్వడాన్ని ప్రశ్నించడంపై సీఎం రేవంత్ రెడ్డి సెటైర్లు వేశారు. నిజమైన జాతిపిత మహాత్మా గాంధీ, పదవులను త్యాగం చేసి, తూటాలకు ప్రాణాలర్పించారు. కానీ, ఇక్కడ జాతిపిత అని చెప్పుకుంటున్న వారు పదవులు, వేల కోట్ల ఆస్తులు సంపాదించుకున్నారు అని మండిపడ్డారు. ప్రజలు తమను తిరస్కరించినప్పుడు హుందాగా తప్పులు ఒప్పుకుంటే గౌరవం ఉండేదని, కానీ ప్రజలే తప్పు చేశారనే ధోరణిలో మాట్లాడటం ఏ రకమైన ఉద్యమకారుడి లక్షణమని ఆయన ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్ ను విచారణ యడంతో ఆర్ఎస్ శ్రేణుల విమర్శలకు ముఖ్యమంత్రి అత్యంత ఘాటుగా సమాధానమిచ్చారు. రావి నారాయణ రెడ్డి స్మారక జాతీయ అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ విచారణను బీఆర్ఎస్ నేతలు 'రాజకీయ కక్ష సాధింపు'గా అభివర్ణించడాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఎవరైనా సరే చట్టానికి అతీతులు కారని, అక్రమ మార్గం ఎంచుకున్న వారు ప్రజాస్వామ్యంలో విచారణ ఎదుర్కోవాల్సిందేనని స్పష్టం చేశారు. మనం దైవాంశ సంభూతులం కాదు, ప్రజాస్వామ్యంలో ఎవరైనా చట్టానికి లోబడి ఉండాల్సిందేనని అంబేద్కర్ చెప్పారు అని గుర్తు చేశారు. శిబు సోరెన్ వంటి పెద్ద నాయకులే విచారణ ఎదుర్కొన్నప్పుడు, ఇక్కడ ప్రత్యేక మినహాయింపులు ఎవరికీ ఉండవని తేల్చి చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో ఉద్యమకారుల పట్ల వ్యవహరించిన తీరును రేవంత్ రెడ్డి ఎండగట్టారు. ప్రొఫెసర్ కోదండరాం ఉద్యమకారుడు కాదా.? ఆయన ఇంటి తలుపులు బద్దలు కొట్టి, బెడ్ రూమ్ నుంచి ఈడ్చుకెళ్లి అరెస్టు చేసినప్పుడు ఈ ఉద్యమ స్ఫూర్తి' ఏమైంది? అని నిలదీశారు. ప్రస్తుత ప్రభుత్వం కేవలం నోటీసులు ఇచ్చి, గౌరవప్రదంగా విచారణకు పిలిచిందని.. బీఆర్ఎస్ హయాంలా అరాచకంగా వ్యవహరించడం లేదని స్పష్టం చేశారు. రావి నారాయణ రెడ్డి వంటి వారు తెలంగాణ కోసం సర్వం కోల్పోయారని, అలాంటి మహనీయుల వారసత్వం గురించి మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్ నేతలకు లేదని అన్నారు. మధ్యయుగాల చక్రవర్తులు తమ వ్యక్తిగత బాధను రాజ్యం బాధగా ప్రచారం చేసుకునేవారని,

2లో..

## డోక్లామ్ అంశం'పై
# దద్దరిల్లిన లోక్ సభ

### - సమాధానం ఇవ్వలేక నీళ్లు నమిలిన నేతలు



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల సందర్భంగా లోక్‌సభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా సోమవారం ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డోక్లామ్ అంశాన్ని ప్రస్తావించడంతో గందరగోళం నెలకుంది. ఆర్మీ మాజీ చీఫ్ ముకుంద్ నరవాణే రాసిన పుస్తకంలోని ఓ వ్యాక్యాన్ని రాహుల్ గాంధీ ప్రస్తావించడంపై లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అభ్యంతరం వ్యక్తం చేశారు. రాహుల్ చెప్పిన పుస్తకం ఎక్కడుంది అని స్పీకర్ ప్రశ్నించారు. రూల్స్ అతిక్రమించవద్దని, పుస్తకం ప్రామాణికత చెప్పాలని పేర్కొన్నారు. సభలో పేపర్ కటింగ్స్, ప్లకార్డులు, ఫ్లెక్సీలు ప్రదర్శించడం నిషేధమని స్పీకర్ వ్యాఖ్యానించారు. సబ్జెక్ట్ మాట్లాడాలంటూ రాహుల్ గాంధీ మైక్ కట్ చేయడంతో కాంగ్రెస్ సహా ప్రతిపక్ష ఎంపీలు తమ సీట్ల నుంచి లేచి నిరసన తెలిపారు. కేంద్రం నుంచి ఏదో ఒక సమాధానం వస్తుందనే తాను ఈ అంశాన్ని ప్రస్తావించనని రాహుల్ గాంధీ తెలిపారు. ఈ సందర్భంగా పుస్తకం ప్రామాణికత ఏంటో చెప్పాలని స్పీకర్ ప్రశ్నించగా ఆ పుస్తకాన్ని విడుదల చేయకుండా అడ్డుకున్నారని రాహుల్ గాంధీ ఆరోపించారు. దీంతో స్పీకర్, రాహుల్ గాంధీ మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. రాహుల్ గాంధీ మాత్రం 'వారిని అంతగా భయపెడుతున్నది అందులో ఏముంది? ఒకవేళ భయపడకపోతే,

2లో..

## సీఈసీ అబద్ధాల కోరు, 58లక్షల ఓట్లు తీసేస్తారా.?

### - మమతా బెనర్జీ ఫైర్



కోల్కతా (ప్రశ్న న్యూస్) పశ్చిమ బెంగాల్లో ఈ ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం ప్రత్యేక ఓటర్ల జాబితాల సవరణ పేరుతో ఏకంగా 58 లక్షల ఓట్లను తొలగించడంపై సీఎం మమతా బెనర్జీ తీవ్రంగా మండిపడ్డారు. దీనిపై తాడోపేడో తేల్చుకునేందుకు నేరుగా ఢిల్లీ చేరుకున్న ఆమె సీఈసీ జ్ఞానేష్ కుమార్ ను కలిశారు. ఎస్ఐఆర్ పై తమ అభ్యంతరాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. కానీ ఆయన ఇవేవీ పట్టించుకోకపోవడంతో మమత బయటికి వచ్చి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తృణమూల్ కాంగ్రెస్ ఎంపీలు కళ్యాణ్ బెనర్జీ, అభిషేక్ బెనర్జీతో కలిసి మమత సీఈసీ జ్ఞానేష్ కుమార్ తో భేటీ అయ్యారు. ఇందులో బెంగాల్లో చిన్న చిన్న తప్పిదాల సాకుతో ఏకంగా 58 లక్షల ఓట్లను

2లో..

## ఏపీలో అలజడులకు కుట్ర,
# వైసీపీ ట్రాప్‌లో పడొద్దు

- టీడీపీ నేతలతో చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్
- రాష్ట్రంలో పరిణామాలపై కీలక వ్యాఖ్యలు
- వైసీపీ ట్రాప్‌లో పడొద్దన్న చంద్రబాబు



అమరావతి (ప్రశ్న న్యూస్) టీడీపీ నేతలు, కార్యకర్తలు వైఎస్సార్‌సీపీ ట్రాప్‌లో పడొద్దన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు. అధికారం కోల్పోయామనే అసహనంతోనే రాష్ట్రంలో హింసను ప్రేరేపించటానికి వైఎస్సార్‌సీపీ రెచ్చగొడుతుందన్నారు. ఆయన టీడీపీ మంత్రులు, సీనియర్ నేతలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ పార్టీ నేతలు చేసిన పాపాల నుంచి దృష్టి మళ్లించాలనేది కుట్ర అని టీడీపీ నేతలు, కార్యకర్తలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కార్యకర్తలు సంయమనం పాటించేలా మంత్రులు, సీనియర్ నేతలు బాధ్యత వహించాలన్నారు చంద్రబాబు. 'పెట్టుబడులు సాధించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలన్నదే మన ప్రధాన అజెండా, రాష్ట్రాభివృద్ధి వైసీపీకి నచ్చట్లేదు, అభివృద్ధిని అడ్డుకునేందుకు కుట్రలు పన్నుతోంది. తప్పు చేసిన ప్రతి ఒక్కరినీ చట్టపరంగా శిక్షించి తీరుతాం. వైఎస్సార్‌సీపీ నేతలు అలజడి సృష్టించేందుకే బూతులు మాట్లాడుతున్నారు. వైఎస్సార్‌సీపీ హింస, విధ్వంసం, అవినీతి పునాదులపై పుట్టింది.. ఆ పార్టీ ట్రాప్‌లో పడితే వారికీ మనకీ తేడా ఉండదు టీడీపీ కార్యకర్తలు సంయమనం పాటించాలి. కార్యకర్తలు చట్టాన్ని చేతులోకి

2లో..

## కేసీఆర్ విచారణ
# నిప్పుతో చెలగాటం

### - రేవంత్ సర్కార్ అన్నింటా ఫెయిలన్న కేటీఆర్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ విచారణ, కేంద్ర బడ్జెట్, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే సిట్ విచారణలు, అరెస్టుల డ్రామాలు ఆడుతోందని మండిపడ్డారు. కేసీఆర్ వంటి తెలంగాణ రాష్ట్ర సాధకుడిని వేధిస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని, కాంగ్రెస్ ప్రభుత్వం నిప్పుతో చెలగాటం ఆడుతోందని హెచ్చరించారు. మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడిన కేటీఆర్ చాలా అంశంపై స్పందించారు.

**- ఫోన్ ట్యాపింగ్ ఒక లొట్టపీసు కేసు**

కేసీఆర్‌ను సుదీర్ఘంగా 4:30 గంటల పాటు విచారించడం కేవలం రాజకీయ పైశాచికానందం కోసమేనని కేటీఆర్ విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ అనేది ఒక నిరాధారమైన కేసు అని, ఏ ముఖ్యమంత్రి కూడా ట్యాపింగ్ చేయమని ఆదేశించరని స్పష్టం చేశారు. ఎవరి ఫోన్ ట్యాప్ అయిందో ఫిర్యాదులు ఎక్కడున్నాయి.? ఏ యాక్టర్ ఫిర్యాదు చేశారు.?

2లో..

# ప్రతిదానికీ నేనే స్పందిస్తుంటే మీరు ఎందుకు.?

### - జనసేన నేతలపై పవన్ కల్యాణ్ అసంతృప్తి




అమరావతి (ప్రశ్న న్యూస్) మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో సోమవారం జరిగిన పార్టీ సర్వసభ్య సమావేశంలో నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. పార్టీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్-ఛార్జ్‌ల పనితీరుపై అధినేత పవన్ కల్యాణ్ తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ సమావేశం మధ్యలోనే నిష్క్రమించడం ఆ పార్టీలో కలకలం రేపింది. జనసేన అధినేత పవన్ కల్యాణ్ నేడు తన పార్టీ నేతలకు షాక్ ట్రీట్‌మెంట్ ఇచ్చారు. మంగళగిరిలో జరిగిన కీలక సమావేశంలో ఆయన పార్టీ నేతలపై నిప్పులు చెరిగారు. ముఖ్యంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న విమర్శలను తిప్పికొట్టడంలో జనసేన నేతలు ఘోరంగా విఫలమవుతున్నారని ఆయన మండిపడ్డారు. తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారం వంటి అత్యంత సున్నితమైన అంశంపై వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తున్నా, ఆ పార్టీ నేతలు అబండాలు వేస్తున్నా జనసేన ఎమ్మెల్యేలు మౌనంగా ఉండటాన్ని

2లో..

## "సేవ్ తెలంగాణ - ఓట్ ఫర్ బీజేపీ"
# పేరుతో బీజేపీ నినాదం

### - పాలనలో రేవంత్ ఫెయిల్ అయ్యారని విమర్శ

- కాంగ్రెస్ ఎన్నికలకు ముందు ఎన్నో మోసపూరిత వాగ్దానాలు చేసిందన్న రామచందర్ రావు
- అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటినా హామీలు అమలు చేయలేదని విమర్శ
- రెండేళ్ల కాలంలో కాంగ్రెస్ ఏం చేసిందో చెప్పాలని నిలదీత



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) మున్సిపాలిటీ ఎన్నికల వేళ కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల పాలనలో ఘోర వైఫల్యాలు, అమలు కాని హామీలు, విస్తరిస్తున్న అవినీతి అరాచకాలతో ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ ఆరోపించింది.

2లో..

## తెలంగాణను రెండేళ్లలో దేశానికి
# రోల్‌మోడల్‌గా నిలబెట్టాం

### - ఒక్కో ఇటుక పేర్చుకుంటూ ముందుకు సాగుతున్నామన్న మంత్రి పొంగులేటి



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఏ మార్పు కావాలని తెలంగాణ ప్రజలు ప్రజాప్రభుత్వంపై విశ్వాసం ఉంచారో రెండేళ్లలోనే ఆ మార్పు స్పష్టంగా చూపించి ప్రజల విశ్వాసాన్ని నమ్మకాన్ని నిలబెట్టుకున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్,

2లో..

# సిట్ పిలిస్తే విచారణకు వెళ్తా

### - జాగృతి అధ్యక్షురాలు కవిత



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఫోన్ ట్యాపింగ్ కేసు తెలంగాణలో సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ కేసులో ఇప్పటికే పలువురు మాజీ పోలీస్ అధికారులతో పాటు, పోలీస్ అధికారులను అరెస్టు చేశారు. ఇక బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను సైతం సిట్ అధికారులు ఆదివారం విచారించారు. ఈ నేపథ్యంలో ఫోన్ ట్యాపింగ్ కేసుపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

2లో..

# పీల్చే గాలిలో స్లో పాయిజన్

### - ఐఐటీ కాన్పూర్ వార్నింగ్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) భాగ్యనగర వాసుల ఊపిరిపై కాలుష్య మేఘాలు కమ్ముకుంటున్నాయి. మనం పీల్చే గాలిలో విషపూరిత వాయువులు ప్రమాదకర స్థాయికి చేరుతున్నాయని ఐఐటీ కాన్పూర్ చేపట్టిన తాజా అధ్యయనం హెచ్చరించింది. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆదేశాల మేరకు నగరంలోని గాలి నాణ్యతపై జరిగిన ఈ శాస్త్రీయ విశ్లేషణలో విస్తుపోయే నిజాలు వెలుగుచూశాయి.

2లో..

# డోక్లామ్ అంశం'పై దద్దరిల్లిన లోక్ సభ

నన్ను చదవడానికి అనుమతించాలి' అన్నారు. రాహుల్ మాట్లాడుతుండగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ జోక్యం చేసుకున్నారు. ' లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు (రాహుల్ గాంధీ) ఉటంకిస్తున్న పుస్తకాన్ని సభ ముందు ఉంచాలని నేను కోరుకుంటున్నాను, ఎందుకంటే ఆయన ప్రస్తావిస్తున్న ఆ పుస్తకం ఇంకా ప్రచురితం కాలేదు' అని అన్నారు. అయితే, సభలో పేపర్లు, పుస్తకాలు చదవద్దు అంటూ అధికార పక్షం అభ్యంతరం వ్యక్తం చేసింది. రాహుల్ గాంధీకి మద్దతుగా ప్రతిపక్ష పార్టీ ఎంపీలు గళమెత్తారు. సమాజ్ వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ స్పందిస్తూ 'చైనాకు సంబంధించిన ఈ అంశం చాలా సున్నితమైంది, లోక్‌సభలో ప్రతిపక్ష నేతను మాట్లాడటానికి అనుమతించాలి' అని కోరారు. రాహుల్ గాంధీ పదేపదే 'చైనీస్ ట్యాంకులు' అనే పదాన్ని పలకడాన్ని సభలోని దాదాపు ప్రతి బీజేపీ నాయకుడు వ్యతిరేకించారు.

# సీఈసీ అబద్ధాల కోరు, 58లక్షల ఓట్లు తీసేస్తారా.?

ఎలా తీసేస్తారని ప్రశ్నించారు. బీజేపీ చేతుల్లో పావుగా మారి తమ పార్టీపై కక్షసాధింపులకు దిగుతున్నారని విమర్శించారు. సీఈసీ జ్ఞానేష్ ఓ గర్విష్టి అని, అబద్దాల కోరు అని అనంతరం మమతా బెనర్జీ ఆరోపించారు. సీఈసీతో భేటీ తర్వాత మమతా బెనర్జీ మాట్లాడుతూ ఇది చాలా బాధాకరమని, తాను ఢిల్లీ రాజకీయాల్లో చాలా కాలంగా ఉన్నానని, ఏడుసార్లు ఎంపీగా, నాలుగు సార్లు కేంద్రమంత్రిగా కూడా పనిచేశానని తెలిపారు. కానీ ఇంత గర్విష్టి, ఇంత అబద్దాల కోరు ఎన్నికల కమిషనర్ ను తాను ఎప్పుడూ చూడలేదని ఆమె వ్యాఖ్యానించారు. ఎవరికీ ఓ కుర్చీ కూడా శాశ్వతం కాదని, అయినా తాను కుర్చీకి గౌరవం ఇస్తున్నట్లు ఆయనతో తాను చెప్పినట్లు మమత తెలిపారు. ఒకరోజూ మీరూ దాన్ని వదిలిపోవాల్సిందేనని అని చెప్పానన్నారు. బెంగాల్ ను ఎందుకు టార్గెట్ చేస్తున్నారని సీఈసీని ప్రశ్నించారు. ఎన్నికలు ప్రజాస్వామ్యానికి పండగ లాంటివని, కానీ మీరు 58 లక్షల ఓట్లను తొలగించారని, దానిపై అభ్యంతరాలు చెప్పుకునే అవకాశం కూడా ఇవ్వలేదని ఆరోపించారు.

# ఏపీలో అలజడులకు కుట్ర, వైసీపీ ట్రాప్‌లో పడొద్దు

తీసుకోవద్దు పార్టీ నేతలు పరిస్థితిని గమనించి జాగ్రత్తలు తీసుకోవాలి' అన్నారు చంద్రబాబు. 'వైఎస్సార్‌సీపీ తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి అంశంలో అడ్డంగా దొరికిపోయింది. ఈ విషయాలన్ని ప్రజలకు తెలిసి ఆ పార్టీని చీదరించుకుంటున్నారు. గత ప్రభుత్వ హయాంలో చేసిన పాపాలను దారి మళ్లించాలనే కుట్ర జరుగుతోంది. రాష్ట్ర అభివృద్ధి ఆ పార్టీ నేతలకు ఇష్టం లేదు, అందుకే ఇలా కుట్రలు చేస్తున్నారు. టీడీపీ నేతలు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలి' అన్నారు. అంతకముందు కూడా రాష్ట్రంలో తాజా పరిణామాలపై చంద్రబాబు ట్వీట్ చేశారు. 'నేరమయ రాజకీయాలు వైఎస్సార్‌సీపీ సిద్ధాంతం. వారి హయాంలో జరిగిన చట్టవిరుద్ధ పాలనే దీనికి నిదర్శనం. 2024 తర్వాతే రాష్ట్రంలో రూల్ ఆఫ్ లా అమలు అవుతోంది. ప్రజలకు సేవ చేయటం వారికి సాధికారిత కల్పించటం మా సిద్ధాంతం. వైఎస్సార్‌సీపీ నిజ స్వరూపం బయటపడుతున్న కొద్దీ అసహనంతో దూషణలకు దిగుతున్నారు. వాళ్లు విధ్వంసం చేసిన వ్యవస్థలు పునర్నిర్మాణం జరుగుతున్న తీరును చూసి ఓర్వలేక పోతున్నారు. రాజ్యాంగమే సుప్రీం. మేం నెలకొల్పిన శాంతిభద్రతల్ని ఎట్టి పరిస్థితుల్లోనూ కాపాడి తీరుతాం. చట్ట ఉల్లంఘనలకు ఎవరినీ అనుమతించేది లేదు' అన్నారు చంద్రబాబు. ఏపీ టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు కూడా టీడీపీ నేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. 'నిన్న జరిగిన సంఘటనపై పార్టీ జాతీయ అధ్యక్షులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గత ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో చట్టాలను కాలరాస్తూ, చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని అరాచక పాలన సాగించారు. అయితే అలాంటి పాలనను వ్యతిరేకించాం కానీ ఇప్పుడు మనమే చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం సరైన మార్గం కాదు. సోషల్ మీడియాలో జరుగుతున్న పోలికలు, ప్రేరణలకు లోనై స్పందించాల్సిన అవసరం లేదు. తెలుగుదేశం పార్టీకి స్పష్టమైన నిబద్ధత, ప్రజాస్వామ్య విలువలు ఉన్నాయి. టీడీపీ నాయకులు, కార్యకర్తలు చట్టాన్ని గౌరవించే వారిగా సమాజంలో మంచి గుర్తింపు సంపాదించుకున్నారు. అదే మన పార్టీకి ఉన్న బలమైన బ్రాండ్ ఇమేజ్' అని టీడీపీ ఒక ప్రకటనలో తెలిపింది.

# కేసీఆర్ విచారణ నిప్పుతో చెలగాటం

అని ప్రశ్నించారు. అధికారుల లీకులతో ప్రజలను తప్పుదోవ పట్టించవద్దని, ఆధారాలు ఉంటే కోర్టులో పెట్టాలని సజ్జనార్ వంటి అధికారులను ఉద్దేశించి వ్యాఖ్యానించారు.

**- కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు మొండిచేయి**

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై కేసీఆర్ విచారణకు ముందు, తర్వాత కూడా చర్చించారని కేటీఆర్ తెలిపారు. తెలంగాణ పథకాలను కాపీ కొట్టిన కేంద్రం, రాష్ట్రానికి మాత్రం పైసా విదల్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ బయో ఫార్మాకు అడ్డా అయినప్పటికీ ఒక్క రూపాయి కేటాయించలేదు. రాష్ట్రంలో బిఆర్ఎస్ ఇప్పటికే మహిళా రెసిడెన్షియల్ స్కూల్స్ పెడితే, ఇప్పుడు కేంద్రం జిల్లాకో స్కూల్ అంటూ కొత్తగా చెబుతోంది. రాష్ట్రం నుంచి 16 మంది ఎంపీలు ఉన్నా, తెలంగాణ ప్రయోజనాల విషయంలో వారు సాధించింది గుండు సున్నా ' అని ఎద్దేవా చేశారు.

**- ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలు**

ముఖ్యమంత్రి బామ్మర్ది బండారం బయటపెట్టామనే కోపంతోనే ప్రభుత్వం సిట్ విచారణలను తెరపైకి తెచ్చిందని ఆరోపించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ కుమారుడు బౌన్సర్లను పెట్టుకుని భూ దోపిడీ చేస్తున్నారని, దీనిపై కేసు నమోదు చేసిన సీఐని బదిలీ చేయడం ప్రభుత్వ అరాచకానికి నిదర్శనమని మండిపడ్డారు. నల్లమల ద్వారా ఏపీ జల దోపిడీ చేస్తున్నా పట్టించుకోకుండా, అపెక్స్ కౌన్సిల్ మీటింగ్‌లో రాష్ట్ర ప్రయోజనాలను రేవంత్ రెడ్డి తన బాస్ కోసం తాకట్టు పెట్టారని విమర్శించారు.మేడారం జాతర వంటి కీలక సమయంలో ప్రభుత్వం అప్రమత్తంగా ఉండటం లేదని, భక్తుల ఆగ్రహం వల్ల మంత్రి వాహనం ధ్వంసం కావడమే దీనికి నిదర్శనమని కేటీఆర్ అన్నారు. అలాగే రేవంత్ రెడ్డి దావోస్ పర్యటనలపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లక్షల కోట్ల ఒప్పందాలన్నారు కానీ, అందులో గ్రౌండ్ అయినవి ఎన్నని ప్రశ్నించారు. 7000 గ్రామాల్లో దిష్టిబొమ్మల దహనం ద్వారా ప్రజలు తమ నిరసనను వ్యక్తం చేశారని, ఇప్పటికైనా ప్రభుత్వం కక్షపూరిత రాజకీయాలు మాని అభివృద్ధిపై దృష్టి పెట్టాలని కేటీఆర్ హితవు పలికారు.

# ప్రతిదానికీ నేనే స్పందిస్తుంటే మీరు ఎందుకు.?

ఆయన తీవ్రంగా తప్పుబట్టారు.“రాష్ట్రంలో ఇంత జరుగుతుంటే మీరేం చేస్తున్నారు? ప్రతి చిన్న అంశంపై నేనే స్పందించాలా? అంబటి రాంబాబు, జోగి రమేష్ వంటి వారు కూటమి ప్రభుత్వంపై, నాపై పరుష పదజాలంతో విమర్శలు చేస్తుంటే కనీసం ఖండించే సాహసం కూడా ఎందుకు చేయడం లేదు?” అని పవన్ కల్యాణ్ నిలదీశారు. పదవులు రాగానే నేతల్లో నిర్లిప్తత పెరిగిందని, కష్టపడి నిర్మించుకున్న పార్టీని ఇలాగే వదిలేస్తే నాశనం అయిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ క్రమశిక్షణ విషయంలో ఎవరినీ ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. ఇటీవల వివాదాల్లో చిక్కుకున్న రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ వ్యవహారంపై పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా మండిపడ్డారు. పార్టీ పరువు తీసేలా ప్రవర్తించే వారి పట్ల కఠినంగా ఉంటామని స్పష్టం చేశారు. ఇప్పటికే ఈ ఉదంతంపై విచారణకు త్రిసభ్య కమిటీని వేసినట్లు గుర్తు చేస్తూ, ఎమ్మెల్యే శ్రీధర్ ఆ కమిటీ ముందు హాజరై వివరణ ఇవ్వాలని ఆదేశించారు. అందరి చిట్టా నా దగ్గర ఉంది.. ఎవరూ తప్పించుకోలేరు అని ఆయన చేసిన వ్యాఖ్యలు పార్టీ ఎమ్మెల్యేల్లో కలకలం రేపాయి.

**- నాదెండ్లకు కీలక ఆదేశాలు.. సమావేశం నుంచి నిష్క్రమణ**

సమావేశం ముగియకముందే పవన్ కల్యాణ్ తీవ్ర అసంతృప్తితో అక్కడి నుంచి వెళ్లిపోయారు. వెళ్లే ముందు పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ కు పార్టీలోని ప్రతి ఎమ్మెల్యే, నియోజకవర్గ స్థాయి నేత పనితీరుపై పూర్తి స్థాయి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఎమ్మెల్యేలు ప్రజలకు ఎంతవరకు అందుబాటులో ఉంటున్నారు? ప్రభుత్వంపై వస్తున్న ఆరోపణలను సోషల్ మీడియాలో ఏ విధంగా తిప్పికొడుతున్నారు? పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి ఎంతవరకు తీసుకెళ్తున్నారు అనే అంశాలపై వారం రోజుల్లో రిపోర్ట్ సమర్పించాలని చెప్పి ఆయన ఆగ్రహంతో వెళ్లిపోయారు.

## “సేవ్ తెలంగాణ - ఓట్ ఫర్ బీజేపీ”

# పేరుతో బీజేపీ నినాదం

రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తూ, ప్రజలకు చేసిన హామీలు గుర్తు చేస్తూ “బూటకపు హామీలు – మోసపూరిత వాగ్దానాలు” పేరిట చార్జ్‌షీట్ విడుదల చేసింది. బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్‌రావు, మహారాష్ట్ర మంత్రి, తెలంగాణ మున్సిపల్ ఢ కార్పొరేషన్ ఎన్నికల ఇంచార్జ్ అశిష్ షెలార్ ఆవిష్కరించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై విడుదల చేసిన ఛార్జ్ షీట్‌పై రాంచందర్‌రావు మాట్లాడుతూ చార్జ్‌షీట్‌లో పొందుపరిచిన అంశాలు ప్రస్తావించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనా వైఫల్యాలపై విమర్శలు చేశారు. అమలు కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు, 420కి పైగా హామీలతో ప్రజలను మభ్యపెట్టి ఓట్లు వేయించుకుందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం వద్ద నిధులే లేవని, కనీసం ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు చెల్లించే పరిస్థితి ఉందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఉద్యోగులు, పెన్షనర్లకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు రామచందర్‌రావు. డీఏలు, పీఆర్సీ, హెల్త్ కార్డులు అమలు చేస్తామని చెప్పి ఇప్పుడు వాటి గురించి పట్టించుకోలేదని, నగదురహిత వైద్యం పూర్తిగా నిలిచిపోయిందని విమర్శించారు. రిటైర్డ్ ఉద్యోగులకు రావాల్సిన బెనిఫిట్స్ ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని, యూనివర్సిటీల్లో ప్రొఫెసర్లకు కూడా సకాలంలో జీతాలు చెల్లించడం లేదని పేర్కొన్నారు. ఓల్డ్ పెన్షన్ స్కీం అమలు ప్రస్తావనే లేదన్నారు. ఉద్యోగులు, పెన్షనర్లు ఆర్థిక, ఆరోగ్య భద్రత లేకుండా ఉన్నారని తెలిపారు. తెలంగాణలో రైతుల పరిస్థితి మరింత దారుణంగా ఉందని రైతుబంధును బంద్ చేశారని, రుణమాఫీ, రైతు భరోసా వంటి కీలక హామీలు అమలు కాలేదని విమర్శించారు. భూవివాదాలను పెంచేలా తీసుకొచ్చిన భూభారతి చట్టం తీసుకొచ్చారని ఆరోపించారు. విద్యావ్యవస్థను గాడిలో పెట్టడంలో కూడా ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల కాలేదని, విద్యా భరోసా కార్డులు, బస్తీల్లో పాఠశాలల నిర్మాణం, ఐఐటిల ఏర్పాటు వంటి హామీలు అమలు కాలేదన్నారు.

ఏడాదిలోగా 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ అమలు కాలేదన్నారు రామచందర్‌రావు. పాత నోటిఫికేషన్లకే నియామక పత్రాలు ఇచ్చి ఉద్యోగాలు ఇచ్చామని ప్రచారం చేసుకుంటున్నారని ఆరోపించారు. నిరుద్యోగ యువతకు ప్రతి నెల రూ.4,000 నిరుద్యోగ భృతి ఇస్తామన్న వాగ్దానం పత్తా లేకుండా పోయిందని విమర్శించారు. వైద్య రంగంలో పరిస్థితి అత్యంత ఆందోళనకరంగా మారిందని రాంచందర్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. బిల్లులు చెల్లించకపోవడంతో ఆసుపత్రుల్లో చికిత్సలు నిలిచిపోయాయని, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల ఏర్పాటు హామీలు అమలుకు దూరంగా ఉన్నాయని అన్నారు. రూ.10 లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా హామీ ఇచ్చి బిల్లులు చెల్లించకపోవడంతో ప్రైవేటు ఆసుపత్రులు చికిత్సలు నిరాకరిస్తున్నాయని, పేదలు నాణ్యమైన వైద్యానికి దూరమవుతున్నారని పేర్కొన్నారు. ప్రతి జిల్లా కేంద్రంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు, అన్ని మున్సిపాలిటీల్లో 100 పడకల ఆసుపత్రులు, ప్రతి నియోజకవర్గంలో సూపర్ స్పెషాలిటీ, ప్రసూతి ఆసుపత్రుల ఏర్పాటు హామీలు ఇప్పటికీ అమలుకు నోచుకోలేదన్నారు. మహిళల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంగా ఉందని ఆరోపించారు. నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, పెళ్లైన ఆడబిడ్డలకు తులం బంగారం, అంగన్‌వాడీ వేతనాల పెంపు, ఎలక్ట్రిక్ స్కూటీల హామీ అమలు చేయలేదని రాంచందర్ రావు గుర్తుచేశారు. పేదలు, చిరు వ్యాపారుల పరిస్థితి కూడా దయనీయంగా మారిందని తెలిపారు. ఇళ్లు, పెన్షన్లు, చేయూత పథకాలు హామీలకే పరిమితమయ్యాయని, వీధి వ్యాపారుల సంక్షేమాన్ని ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. కార్మికులు, యువతకు ఇచ్చిన హామీలు మాటలకే పరిమితమయ్యాయని, ఉద్యోగాల కల్పన, నిరుద్యోగ భృతి, జాబ్ క్యాలెండర్ అమలు జరగలేదని తెలిపారు. గిగ్ వర్కర్లు, ఆటో డ్రైవర్లకు సామాజిక భద్రత కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని, యువత ఆశలు అడియాశలయ్యాయని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు ఇచ్చిన హామీల అమలులో కూడా ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. రిజర్వేషన్లు, కార్పొరేషన్ల ద్వారా ఆర్థిక సాయం, అసైన్డ్ భూములు, పోడు పట్టాల సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ విఫలమైందని తెలిపారు. సామాజిక న్యాయం మాటలకే పరిమితమైందని మండిపడ్డారు. మున్సిపాలిటీల్లో పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోందని రాంచందర్ రావు విమర్శించారు. నిధులు విడుదల చేయకపోవడంతో చెత్త కుప్పలు, మురికి కాలువలు, దెబ్బతిన్న రోడ్లు, వెలగని వీధి దీపాలతో పట్టణాలు అస్తవ్యస్తంగా మారాయని విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల వేళ, గత పదేళ్లు అధికారంలో ఉండి ప్రజలను వంచించిన బీఆర్ఎస్ దారిలోనే కాంగ్రెస్ కూడా నడుస్తోందని ఆరోపించారు. అబద్ధపు హామీలు, అసాధ్యమైన వాగ్దానాలతో మరోసారి ప్రజలను మోసం చేయాలని చూస్తోందని రాంచందర్ రావు అన్నారు. మున్సిపాలిటీల్లో సుమారు రూ.2,500 కోట్ల మేర కుంభకోణం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం ప్రజల నుంచి పన్నులు వసూలు చేస్తూనే రెండున్నరేళ్లుగా అభివృద్ధి, మౌలిక వసతులను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని రాంచందర్ రావు విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం మున్సిపాలిటీలకు ప్రాణాధారంగా మారిందని ఎన్. రాంచందర్ రావు తెలిపారు. రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు, హరిత వనాలు, కమ్యూనిటీ హాళ్లు, సిమెంట్ రోడ్లు, తాగునీటి పనులు తదితర అభివృద్ధి కార్యక్రమాలు ప్రధానంగా కేంద్ర ప్రభుత్వ నిధులతోనే తెలంగాణ మున్సిపాలిటీల్లో అమలవుతున్నాయని స్పష్టం చేశారు. కేంద్ర నిధులు లేకపోతే తెలంగాణ మున్సిపాలిటీల పరిస్థితి ఏమైపోయేదో ప్రజలే ఆలోచించాలని వ్యాఖ్యానించారు. మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలో పందులు, కోతులు, దోమల సమస్య, డ్రగ్స్, దొంగతనాలు పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మతోన్మాదులు హిందూ దేవాలయాలను కూలగొడుతున్నా రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూస్తోందని, ఇప్పటివరకు దాదాపు 150 వరకు ఆలయాలను కూలగొట్టారని ఆరోపించారు. అయితే మతోన్మాదులు ఆలయాలపై దాడులు చేస్తే వారిని పిచ్చివారిగా చూపించి వదిలివేస్తోందని ఫైరయ్యారు. హిందూ దేవాలయాల భూములు కబ్జాలకు గురవుతున్నాయని, ఆక్రమణకు పాల్పడిన వారిలో పలువురు అధికార పార్టీ నాయకులు కూడా ఉన్నారని విమర్శించారు. హోంమంత్రి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, విద్యాశాఖ వంటి కీలక శాఖలన్నీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దనే ఉన్నాయని, అయినప్పటికీ ఈ శాఖలన్నీ పూర్తిగా ఫెయిల్ అయ్యాయని రాంచందర్ రావు విమర్శించారు. ముఖ్యమంత్రి కూడా పాలనలో విఫలమయ్యారని వ్యాఖ్యానించారు. బొగ్గు కుంభకోణాలు, టెండర్లలో అక్రమాలు జరుగుతున్నాయని, కాంగ్రెస్ పాలన మొత్తం 40 శాతం కమిషన్ల పాలనగా మారిందని తీవ్రంగా మండిపడ్డారు. కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క అవినీతి మచ్చ కూడా లేదని, సుపరిపాలన అందిస్తోందని ఆయన గుర్తుచేశారు. తెలంగాణలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఫోన్ ట్యాపింగ్ కేసులో రాజకీయ నాయకులతో పాటు సినీ ప్రముఖుల ఫోన్లను కూడా ట్యాప్ చేసిన ఘటనలను ప్రస్తావిస్తూ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తోందని విమర్శించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను నమ్మితే ప్రజలు మరోసారి మోసపోవడం ఖాయమని రామచందర్‌రావు స్పష్టం చేశారు. ఇచ్చిన మాటకు కట్టుబడి, ప్రజల పక్షాన భారతీయ జనతా పార్టీ ఉంటుందని పేర్కొన్నారు. తెలంగాణ భవిష్యత్తును కాపాడాలంటే “సేవ్ తెలంగాణ – ఓట్ ఫర్ బీజేపీ” నినాదంతో ప్రజలంతా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో భారతీయ జనతా పార్టీ రోజురోజుకు బలపడుతోందని, రానున్న రోజుల్లో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని రాంచందర్ రావు ధీమా వ్యక్తం చేశారు.

## తెలంగాణను రెండేళ్లలో దేశానికి

# రోల్‌మోడల్‌గా నిలబెట్టాం

సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం నాడు సచివాలయంలోని తన ఛాంబర్‌లో ఆధునీకరించిన సమాచార పౌరసంబంధాల శాఖ వెబ్‌సైట్‌ను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.తమ ప్రభుత్వం అధికారం చేపట్టేనాటికి అన్ని రంగాలలోనూ మరీ ముఖ్యంగా ఆర్థికరంగంలో పెను సంక్షోభమని ఈ పరిస్థితుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఒక్కోమెట్టు పేర్చుకుంటూ సంక్షోభం నుంచి గట్టెక్కుతూ అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

**- తెలంగాణను దేశానికి ఆదర్శంగా నిలుపుతున్నాం**

ప్రజా ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి నిర్ణయం ప్రజల జీవితాలలో స్పష్టమైన మార్పునకు నాంది పలుకుతున్నాయని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. వ్యవసాయం, విద్య, వైద్యం, గృహ నిర్మాణం, సన్నబియ్యం, రేషన్ కార్డులు, ఉపాధి కల్పన వరకు అన్ని రంగాల్లో ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు తెలంగాణను దేశానికి ఆదర్శంగా నిలుపుతున్నాయని మంత్రి అన్నారు.

ఈ మార్పులను ప్రజలకు సమర్ధవంతంగా చేరవేయడంలో ప్రజా సంబంధాల శాఖ పాత్ర అత్యంత కీలకం.ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా వాడుకొని ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ఎప్పటికప్పుడు వేగవంతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సమాచార శాఖ అధికారులకు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు.

**- రెండేళ్లలో ఎన్నో అద్భుత విజయాలు సాధించాం**

'ప్రభుత్వ పాలనను రెండేళ్లు పూర్తి చేసుకుని మూడో వసంతంలోకి అడుగుపెట్టాం. రెండేళ్ల కాలం మరీ తక్కువే కానీ ప్రభుత్వం సాధించిన విజయాలు మాత్రం అత్యద్భుతం. రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఆరు గ్యారంటీల అమలుకు శ్రీకారం చుట్టాం'అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు.'ఎన్నికల్లో హామీలు ఇవ్వకపోయినా ప్రజల సంక్షేమం కోసం పలు పథకాలను అమలు చేశాం. వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో గణనీయమైన ప్రగతిని సాధిస్తున్నాం. ఆర్థికవృద్ధిలో తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో నిలిచింది.

తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలోనూ, ప్రపంచ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ – 2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది'అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

**- ద్విముఖ వ్యూహంతో ప్రజాప్రభుత్వం పాలన**

'ఒకవైపు ప్రపంచ నగరాలతో పోటీ పడే లక్ష్యాలను నిర్దేశించుకొని మరోవైపు పేదల ఆకాంక్షలు తీర్చే సంక్షేమ ఫలాలు అందిస్తూ, ద్విముఖ వ్యూహంతో మా ప్రభుత్వం పాలన సాగిస్తోంది. పాలనలో పారదర్శకత, అభివృద్ధిలో ఆధునికత, సంక్షేమంలో సరికొత్త చరిత్రను రాస్తూ తెలంగాణను రెండేళ్లలో దేశానికి రోల్‌మోడల్‌గా నిలబెట్టాం'అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఅండ్‌పిఆర్ కమీషనర్ సిహెచ్. ప్రియాంక, ముఖ్యమంత్రి సీపీఆర్‌వో జి. మల్సూర్, సమాచార శాఖ అడిషనల్ డైరెక్టర్ డిఎస్ జగన్ , జాయింట్ డైరెక్టర్ రమణ తదితర అధికారులు పాల్గొన్నారు.

## వేల కోట్లు సంపాదించుకుంటే

# జాతిపిత అవుతారా.?

ఇప్పుడు కేసీఆర్ మరియు ఆయన కుటుంబ సభ్యులు కూడా తమపై జరుగుతున్న విచారణలను తెలంగాణకు జరిగిన అవమానంగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని రేవంత్ రెడ్డి విమర్శించారు. చక్రవర్తుల కాలం చెల్లిపోయింది, ఇది ప్రజాస్వామ్యం అని గుర్తు చేస్తూ, తప్పు చేసిన వారు శిక్ష అనుభవించక తప్పదని హెచ్చరించారు. పాలనా వైఫల్యాలను ఎత్తిచూపుతూనే, చట్టం తన పని తాను చేసుకుపోతుందని ఆయన స్పష్టం చేశారు.

# సిట్ పిలిస్తే విచారణకు వెళ్తా

కీలక కామెంట్స్ చేశారు. రెండేళ్లవుతున్నా సిట్ విచారణ ముగింపునకు రావడం లేదని అన్నారు. విచారణ త్వరగా ముగిసి దోషులకు శిక్ష పడేలా చూడాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడిన కవిత.. సిట్ విచారణలో ఏం జరిగిందో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్తారని భావిస్తున్నట్లు వెల్లడించారు. సిట్ విచారణను తప్పుపడుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడటం సరికాదని హితవు పలికారు. చట్టాలను అందరూ గౌరవించి సహకరించాలన్నారు. గుంట నక్కలతో కలిసి అధికార కాంగ్రెస్ డ్రామాలాడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తనతో పాటు నా భర్త ఫోన్లు ట్యాప్ చేశారనే అనుమానాలున్నాయిని ఆరోపణలు చేశారు. ఒకే వేళ సిట్ అధికారులు విచారణకు పిలిస్తే తప్పకుండా వెళ్లి సహకరిస్తానని కవిత వెల్లడించారు. కాగా, గత బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పటి ప్రతిపక్ష నేతలు, వ్యాపారులు, ప్రముఖుల ఫోన్లు ట్యాప్ చేయించదనే ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఈ వ్యవహారంపై సిట్ ఏర్పాటు చేశారు. అప్పటి ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించిన పలువురు పోలీస్ ఉన్నతాధికారులను అరెస్టు చేసి విచారించారు. ఇక బీఆర్ఎస్ హయంలో మంత్రిగా పని చేసిన హరీష్ రావు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ రాజ్యసభ సభ్యుడు జోగినపల్లి సంతోష్ రావులను విచారించటంతో పాటు బాధితులుగా ఉన్న ఎంపీలు ఈటల రాజేందర్, కేంద్ర మంత్రి బండి సంజయ్ తదితరుల నుంచి వాంగ్మూలం తీసుకున్నారు. ఆదివారం కేసీఆర్‌ను విచారించిన సిట్ అధికారులు పలు కీలక ప్రశ్నలు సంధించారు. ఈ నేపథ్యంలోనే తాజాగా కవిత తమ ఫోన్లు సైతం ట్యాపింగ్‌కు గురై ఉంటాయని సంచలన ఆరోపణలు చేశారు.

# పీల్చే గాలిలో స్లో పాయిజన్

ముఖ్యంగా నగర శివార్లలోని ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) ప్రాంతాలు కాలుష్యానికి కేంద్ర బిందువులుగా మారుతున్నట్లు నివేదిక స్పష్టం చేసింది.శివార్లలో పరిశ్రమలు, నగరంలో వాహనాలు నగర పరిధిలో విడుదలవుతున్న సల్ఫర్ డయాక్సైడ్ (ఎస్ఓ2) ఉద్గారాల గణాంకాలు ఆందోళన కలిగిస్తున్నాయి. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో రోజుకు సగటున 10,701 కిలోల ఎస్ఓ2 గాలిలోకి విడుదలవుతుండగా, అందులో 91 శాతం కేవలం వాహనాల వల్లే జరుగుతోంది. అయితే, ఔటర్ రింగ్ రోడ్ పరిసరాల్లో పరిస్థితి మరింత భయంకరంగా ఉంది. అక్కడ ప్రతిరోజూ 18,101 కిలోల సల్ఫర్ డయాక్సైడ్ విడుదలవుతోంది. ఇందులో 92 శాతం వాటా పరిశ్రమలదే కావడం గమనార్హం. అంటే నగరం లోపల వాహన ఉద్గారాలు ఊపిరి తీయకుండా చేస్తుంటే, వెలుపల పరిశ్రమలు విషాన్ని చిమ్ముతున్నాయి.

**- ఆరోగ్యంపై 'నిశ్శబ్ద' దాడి**

సల్ఫర్ డయాక్సైడ్ ప్రభావం వెంటనే కనిపించకపోయినా, అది నెమ్మదిగా శరీర అవయవాలను దెబ్బతీస్తుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. డీజిల్, బొగ్గు వంటి ఇంధనాల దహనం వల్ల వెలువడే ఈ వాయువు శ్వాసనాళాల్లో మంట, ఊపిరితిత్తుల వాపుకు కారణమవుతుంది. ఇది దీర్ఘకాలంలో ఆస్తమా వంటి తీవ్ర శ్వాసకోశ వ్యాధులకు దారితీస్తుంది. ముఖ్యంగా గర్భిణీలు, చిన్నపిల్లలు, వృద్ధులు ఈ కాలుష్యం వల్ల ఎక్కువ ముప్పు పొంచి ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. కేవలం ఆరోగ్యంపైనే కాకుండా, పర్యావరణంపై కూడా ఇది ప్రతికూల ప్రభావం చూపుతోంది. ఎస్ఓ2 గాలిలోని తేమతో కలిసినప్పుడు ఆమ్ల వర్షాలు కురిసి, నేల సారం తగ్గి పంటలు దెబ్బతినే ప్రమాదం ఉంది.

**- ప్రభుత్వ కార్యాచరణ**

క్లీన్ ఎయిర్ ప్లాన్ ఈ తీవ్ర పరిస్థితులపై తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. కాలుష్య నియంత్రణకు 'క్లీన్ ఎయిర్ యాక్షన్ ప్లాన్'ను పక్కాగా అమలు చేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా 2024లో ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 40 కొత్త ఎయిర్ క్వాలిటీ మానిటరింగ్ స్టేషన్లను ఏర్పాటు చేసింది. త్వరలోనే నగరవాసులకు రియల్ టైమ్ డేటా అందించేందుకు ప్రత్యేక డ్యాష్‌బోర్డులను అందుబాటులోకి తేనుంది. భారీ కాలుష్య కారక పరిశ్రమలను నగరానికి దూరంగా తరలించడం, పునరుత్పాదక ఇంధన వనరులను ప్రోత్సహించడం వంటి చర్యల ద్వారా గాలి నాణ్యతను మెరుగుపరిచేందుకు కసరత్తు చేస్తోంది.

## యూ పి ప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్కు ఘనంగా వీడ్కోలు పలికిన తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి



**తిరుపతి** తిరుమల శ్రీవారి దర్శనార్థం విచ్చేసిన ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ సతీష్ మహానా రేణిగుంట విమానాశ్రయం నుండి యూపీ తిరుగు పయనమయ్యారు. యూపీ స్పీకర్కు తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి ఘనంగా వీడ్కోలు పలికారు. తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి యూపీ స్పీకర్ సతీశ్ మహానా కి తుడా పరిధిలో జరుగుతున్న అభివృద్ధి మరియు తుడా ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కోదాడ మున్సిపాలిటీపై
# కాంగ్రెస్ జెండా ఎగరాలి

**- రికార్డు మెజారిటీ తో 31వ వార్డు కౌన్సిలర్ కుసుమ బాబు ను గెలిపించాలి.**



**సూర్యాపేట** కోదాడ మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా ఎగరాలనీ కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ అన్నారు. సోమ వారం కోదాడ మున్సిపల్ పరిధిలోని 31వ వార్డు లో మాజీ సర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎర్నేని వెంకట్ రత్నం బాబు, స్థానిక వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కుసుమ వెంకట్ రత్నం బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్యాలయం ప్రారంభించి మాట్లాడారు. జరగబోయే 35 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులే విజయ ఢంకా మోగించాలన్నారు. కార్యకర్తలు పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలన్నారు.స్థానిక 31వ వార్డు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఎర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు ను రికార్డు మెజార్టీ తో గెలిపించాలన్నారు.పార్టీ అభ్యర్థుల గెలుపు కు కృషి చేసే వారందరికీ తప్పక గుర్తిస్తాం అన్నారు. మంత్రి ఉత్తమ్ గాని, తాను కానీ పార్టీ గెలుపు కోసం కృషి చేసే ప్రతి నాయకుడిని, కార్యకర్త ను అన్యాయం చేయం అన్నారు.పరస్పర సహకారం సమన్వయం తో పని చేయాలనీ సూచించారు.మంత్రి ఉత్తమ్ సహకారం తో కోదాడ ను అభివృద్ధి లో అగ్ర స్థానంలో నిలుపుతా అన్నారు. ఇప్పటికే వేల కోట్ల రూపాయల నిధులు తెచ్చా అన్నారు.కోదాడ మున్సిపాలిటీ 35 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి మంత్రి ఉత్తమ్ కు కానుకగా ఇవ్వాలన్నారు. ప్రత్యర్థులు ప్రలోభాలకు గానీ మోస పూరిత, అసత్య ప్రచారాలు తిప్పి కొట్టాలన్నారు. 31వ వార్డు లో పరిపాలన అనుభవం, కష్ట పడే మనస్తత్వం ఉన్న ఎర్నేని వెంకట్ రత్నం బాబు సతీమణి కుసుమ బాబు ను గెలిపించాలన్నారు. బరిలో ఉన్న అభ్యర్థులు వార్డు లోని నాయకులను కార్యకర్తల్ని సమన్వయం చేసుకొని ప్రతి ఓటర్ కలిసి ఓటు అభ్యర్థించాలన్నారు.ప్రతి ఓటు విలువైనదే అన్నారు. ఎన్నికల పోటీలో నిర్లక్ష్యం వహించ వద్దన్నారు. ఎన్నికల ప్రచారం లో ప్రతిఒక్కరు దూసుక వెళ్లాలన్నారు. మాజీ సర్పంచ్ యెర్నేని వెంకట్ రత్నం బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ అభ్యర్థి కుసుమ బాబు, పట్టణ నాయకులు, స్థానిక వార్డు నాయకులు, కార్య కర్తలు ప్రముకులు ఉన్నారు.

## నెల్లూరు జిల్లా వ్యాప్తంగా డ్రోన్ నిఘా

**- జిల్లా యస్.పి. డా. అజిత వేజెండ్ల**



**నెల్లూరు** నెల్లూరు పట్టణ, సమీప ప్రాంతాలలో డ్రోన్ తో నిఘా పెడుతున్నారు పోలీసులు. పట్టణ సమీప ప్రాంతాలలో ప్రత్యేక దృష్టి సారించి ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా అడ్డు కట్టు వేస్తున్నారు.జిల్లా వ్యాప్తంగా ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు అదేవిధంగా సాయంత్రం 4 గంటల నుండి 6 గంటల వరకు, ప్రత్యేకంగా టౌన్ పరిసర ప్రాంతాల్లో రాత్రి 7 గంటల నుండి 9 గంటల వరకు విస్తృతంగా డ్రోన్ నిఘా ఏర్పాటు చేసారు. నెల్లూరు జిల్లాలోని శివారు ప్రాంతాలలో నేరాలకు చెక్ పెడుతూ, జల్లెడ పడుతున్నారు. ఓవర్ స్పీడ్, సెల్ఫోన్ డ్రైవింగ్, త్రిబుల్ డ్రైవింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్లను గుర్తిస్తాం. నేర నియంత్రణే లక్ష్యంగా క్రైమ్ ప్రోన్ ఏరియాల పై డ్రోన్ కెమెరాలతో నిరంతరం నిఘా. క్రైమ్ ప్రోన్ ఏరియాలపై డ్రోన్ కెమెరాలను ఉపయోగించి నిరంతరం పర్యవేక్షిస్తున్నారని ఎస్పీ అనిత వేజేండ్ల వెల్లడించారు.

## 4.13 లక్షల ఇందిరమ్మ ఇళ్లకు పీఎంఏవై నిధులు



**హైదరాబాద్** తెలంగాణ 4.13 లక్షల ఇందిరమ్మ ఇళ్లకు పీఎంఏవై నిధులురాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లకు కేంద్రం వాటా అందనుంది. ఒక్కో ఇంటికి పట్టణాల్లో అయితే రూ.1.50 లక్షలు, గ్రామాల్లో రూ.72 వేల చొప్పున కేంద్ర ప్రభుత్వం ఈ ఇళ్ల కోసం అందించనుంది. పట్టణాలు, గ్రామాల్లో కలిపి 2026-27 ఆర్థిక సంవత్సరంలో మొత్తం 13 లక్షల ఇళ్లకు కేంద్రం వాటా ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేయగా సుమారు 4.13 లక్షల ఇళ్లకు ప్రధానమంత్రి ఆవాస్ కింద నిధులు అందే అవకాశాలున్నాయి.

# నోబెల్ బైసన్ టీఎంటీ, సంగం స్టీల్ టీ ఎమ్ టి కంపెనీ ద్వారా ఉచిత మినరల్ వాటర్ పంపిణి”

**గోదావరిఖని :** మినీ మేడారం గా పిలువబడే సమ్మక్క సారక్క జాతర సందర్భంగా భక్తులు సౌకర్యార్థం సంఘం స్టీల్ మరియు నోబుల్ బై సన్ టీ ఎం టీ స్టీల్ సంస్థ గత నాలుగు రోజులుగా నిరంతరాయంగా ఉచితంగా మినరల్ వాటర్ పంపిణీ చేసిందని సంస్థ డిప్యూటీ జనరల్ మేనేజర్ వై పి అజయ్ తెలిపారు సమ్మక్క సారాలమ్మ జాతరలో ఎర్పాటు చేసిన ఉచిత మినరల్ వాటర్ పంపిణీ రామగుండం శాసన సభ్యులు రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్, మాజీ ఫ్లోర్ లీడర్ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మహంకాళి స్వామి చేత ప్రారంభించారన్నారు. ఎం ఎల్ ఏ మక్కాన్ సింగ్ సంఘం స్టీల్ మరియు బైసన్ స్టీల్ సంస్థ చేస్తున సేవలను కొనియాడారన్నారు. డి జి ఎం వై పి అజయ్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో సంఘం స్టీల్ మరియు నోబుల్ బైసన్ టీ ఎమ్ టీ డీలర్ ల ఆదేశాల తో జాతర కు ఈ ప్రాంత నలుమూల నుండి వచ్చిన వేలాది భక్తుల దాహార్తిని తీర్చాలనే ఉద్దేశంతో ఈ ఉచిత మినరల్ వాటర్ పంపిణీ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని అదేవిదంగా తెలంగాణ రాష్ట్రంలో విస్తృతంగా వ్యాపారం నిర్వహిస్తున్నా సంస్థగా సమాజంలో భాగస్వామ్యం కావడం తమ భాద్యతగా భావిస్తున్నామని భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవ కార్యక్రమాలు ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధికారులు అభిషేక్ ,సోషల్ వర్కర్ అరెంద రాజా గోపాల్, జుల




శ్రీనివాస్ మరియు సహకరించిన ఆలయ ఈఓ చైర్మన్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

# ఆదర్శ గ్రామాలుగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం



**రాయచోటి,** రాష్ట్రంలో ప్రతి గ్రామానికి మౌలిక వసతులు కల్పించి ఆదర్శ గ్రామాలుగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు సోమవారం అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం లోని చిన్నమండెం మండలంలోని బోరెడ్డిగారిపల్లి లో మంత్రి స్వగృహం నందు జిల్లా నలుమూలల నుండి వచ్చిన అధికారులు ప్రజలతో ప్రజా దర్బార్ నిర్వహించారు .ఈ సందర్భంగా ప్రజల సమస్యలు,అభ్యర్థనలు, వినతులు స్వయంగా విని తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉండి,సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం తమ ప్రధాన లక్ష్యమని మంత్రి తెలిపారు.ఈ సందర్భంగా పలువురు కలిసి తమ సమస్యలను వివరించగా, వాటిని పరిష్కరించేందుకు హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా కొంతమంది అధికారులు ప్రజలు దుశ్యాలువ పుష్పగుచ్చములతో మంత్రి సత్కరించారు. రాయచోటి నియోజకవర్గానికి చేస్తున్న అభివృద్ధి ప్రజల పట్ల ఆయన చూపిస్తున్న ప్రేమ ఆదరణ తెలుగుదేశం ప్రభుత్వం వల్లే ప్రజలకు మేలు జరుగుతుందని నమ్మి తెలుగుదేశం పార్టీ విధి విధానాలు మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సమక్షంలో జిల్లా వైసీపీ ప్రచార కార్యదర్శి అజ్మత్ మరియు జిల్లా వైసీపీ యూత్ వింగ్ ప్రధాన కార్యదర్శి ఫెరోస్ మరియు రాయచోటి మహిళా వైఎస్ఆర్సిపి కార్యదర్శి కదిరున్నిసా అందరూ రాంప్రసాద్ రెడ్డి పైన ఉన్న నమ్మకంతో తెలుగుదేశంపార్టీలో చేరడం జరిగింది..ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు కుప్పం పరిశీలకులు గాజుల ఖాదర్ భాషా పాల్గొన్నారు.రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డ మదనపల్లె మాజీ శాసనసభ్యులు దొమ్మలపాటి రమేష్ ఆహ్వానం మేరకు ఆయన నివాసానికి వెళ్లారు.ఈ సందర్భంగా దొమ్మ లపాటి రమేష్ మంత్రివర్యులకు గజమాలతో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కార్యాలయం నందు పలువురు ప్రజలు మంత్రివర్యులకు పలు సమస్యలపై అర్జీలు సమర్పించారు.ఈ సమస్యలన్నీ వెంటనే పరిష్కరిస్తామని మంత్రి వారికి హామీ ఇచ్చారు.కూటమి ప్రభుత్వం ప్రతి సామాన్యునికి అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతుందన్నారు.ఈ ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించి పేదల జీవితాలలో వెలుగులు నింపడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి మరియు కూటమి నాయకులు,కార్యకర్తలు, ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.పేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్..ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ 2.13 లక్షల చెక్కులు పంపిణీ.రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా 18 నెలల్లో రూ.10 కోట్ల సీఎంఆర్ ఎఫ్ మంజూరుమంత్రి కృషితో వెంటనే ఆర్థిక సహాయం మంజూరు కార్యకర్తలకు అండగా.. నిలుస్తున్న మంత్రి రాంప్రసాద్ రెడ్డి.పేద ప్రజల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం కొండంత భరోసా రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిసీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరంలాంటిదని, రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.సోమవారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాయచోటి పట్టణంలోని తమ క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద190 మంది లబ్ధిదారులకు రూ 2.13లక్షల చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూపేద ప్రజల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం కొండంత భరోసానిస్తోందన్నారు.పేదల ఆరోగ్య సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజలవెన్నంటి ఉంటుందన్నారు.రాష్ట్ర ప్రజల సంక్షేమం గురించి ఆలోచించే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పది కాలాలపాటు ముఖ్యమంత్రిగా ఉండాలని ప్రజలందరూ ఆయనను ఆశీర్వదించాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యానికి అండగా నిలుస్తూ కొండంత భరోసానిస్తోందన్నారు. సీఎంఆర్ ఎఫ్ ద్వారా నేడు రాష్ట్రంలో ఎన్నో ప్రాణాలు నిలబెట్టిన ఘనత గౌరవ ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. కుటుంబ పెద్ద అనారోగ్యానికి గురైతే ఆ కుటుంబం అప్పుల వలలో చిక్కుకోకుండా ముఖ్యమంత్రి సహాయనిధి ఆదుకుంటుందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన కేవలం 18 నెలల్లోనే రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా రాయచోటి నియోజకవర్గంకి దాదాపు 10 కోట్ల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించడం జరిగిందన్నారు. రాబోయే మూడున్నర సంవత్సరాల కాలంలో మరిన్ని సీఎంఆర్ఎఫ్ నిధులు మంజూరు చేయించడం జరుగుతుందన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందుకున్న లబ్ధిదారులందరూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులకు, నారా లోకేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలపాలని మంత్రివర్యులు ఆకాంక్షించారు.మదనపల్లెలో జరిగిన మీడియా సమావేశంలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడారు.తంబళ్లపల్లె నియోజకవర్గానికి త్వరలో పార్టీ ఇన్చార్జిని ప్రకటిస్తాం..మంత్రి మండిపల్లి రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలన్నీ ప్రజలు గమనిస్తున్నారు.టీటీడీ కల్తీ నెయ్యి వ్యవహారంలో వైసిపి నాయకులు దొంగ నాటకాలు ఆడుతున్నారు.సీఎం చంద్రబాబు గారి పై అంబటి వ్యాఖ్యలు వైసీపీ దిగజారుడుకు పరాకాష్ట..అంబటి రాంబాబు మానసికస్థితి సరిగా లేక మాట్లాడుతున్నారు.

నోటికొచ్చినట్లు మాట్లాడటం వైసీపీ నేతలకు అలవాటైంది. వ్యక్తిగత దూషణలే రాజకీయమని వైసీపీ నేతలు భావిస్తున్నారు.ఎన్నికల్లో ప్రజలు తిరస్కరించినా.. వైసీపీ నేతలు మారలేదు.అంబటి రాంబాబు వెంటనే బహిరంగ క్షమాపణలు చెప్పాలి... విలేకరుల సమావేశంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తప్పుడు మాటలు మరియు అసత్య ప్రచారాలు చేసే ఎవరినైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని తెలిపారు. ఈ మీడియా సమావేశంలో మంత్రి పాటు మదనపల్లి నియోజకవర్గ మరియు జిల్లా కూటమి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ‘మిషన్ 10వ తరగతి’ పోస్టర్ ఆవిష్కరించిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం




**చొప్పదండి** ప్రభుత్వ పాఠశాలల 10వ తరగతి విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశంతో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ చేపట్టిన ‘మిషన్ 10వ తరగతి’ అను పోస్టర్ను కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సోమవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించేందుకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ చేపట్టిన “మిషన్ 10వ తరగతి” కార్యక్రమం అభినందనీయమని తెలిపారు. చదువుతోనే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని,ప్రతిభావంతులైన విద్యార్థులకు ఇటువంటి కార్యక్రమాలు గొప్ప ప్రోత్సాహమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మొత్తం రూ.2.2 కోట్ల నగదు బహుమతులను విద్యార్థులకు అందజేయనున్నారు. మొట్ట మొదటి స్థానాన్ని పొందిన విద్యార్థికి రూ.5 లక్షలు,రెండవ స్థానానికి రూ.3 లక్షలు,ప్రతి జిల్లా టాపర్కు రూ.2 లక్షలు,119 అసెంబ్లీ ప్రతి నియోజకవర్గ టాపర్ కు రూ.1 లక్ష చొప్పున,అలాగే 612 మండలాలలో టాపర్లకు రూ.10 వేల చొప్పున నగదు బహుమతులు అందజేయ నున్నట్లు తెలిపారు.ఈ పథకం తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో 2026 మార్చిలో జరిగే పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు మాత్రమే వర్తిస్తుందని తెలిపారు.ప్రభుత్వంతో పాటు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వంటి సంస్థలు విద్యారంగానికి తోడ్పడటం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమాన్ని విద్యార్థులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ గంగాధర బ్రాంచ్ మేనేజర్ వేములవాడ అజయ్, ,సిబ్బంది పోరండ్ల భూపతి, డీవో మంత్రి మహేందర్,గోపాలరావు పేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పిండి సత్యనారాయణ,కాంగ్రెస్ నాయకులు దోర్నాల శ్రీనివాస్ రెడ్డి,సువీన్ యాదవ్, ఆంజనేయులు,మారుతి తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి పట్టణంలో 24 బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి అరుణను గెలిపించండి

**- గట్టు యాదవ్ మున్సిపల్ మాజీ చైర్మన్**



**వనపర్తి.** వనపర్తి జిల్లా వనపర్తి పట్టణంలో మున్సిపల్ మాజీ చైర్మన్ గట్టు యాదవ్ ఆధ్వర్యంలో 24 వ వార్డు టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఏర్పుల అరుణ బాలయ్య గెలిపించాలని 24 వార్డులో ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించి ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించడానికి కృషి చేస్తామని ప్రజలకు హామీ ఇస్తూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది బాలయ్య బి.ఆర్.ఎస్ పార్టీ కార్యకర్తలు బాలరాజు వెంకటాచారి రాంబాబు రాఘవేందర్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాప్రశ్న


## ముఖ్యమంత్రి చంద్రబాబుకు ముద్రగడ లేఖ

**విజయవాడ** కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు లేఖ రాసారు. మీ పాలనలో ఎప్పుడూ కాపులను టార్గెట్ చేస్తున్నారు. అప్పుడు నా కుటుంబాన్ని ఇప్పుడు అంబటి కుటుంబాన్ని అవమానించారు. రాష్ట్రంలో రాక్షస పాలన దహనకాండ కొనసాగుతుందని అన్నారు.ప్రతిపక్షాన్ని అణచివేయాలని చూస్తున్నారు. దీనికన్నా రాష్ట్రంలో ఎమర్జెనీ ప్రకటించండి. మీ పదవీకాలం బలమైన ప్రతిపక్షాన్ని జైలులో పెట్టడానికి వీలుపడుతుంది. గతంలో మీరు బిసి రిజర్వేషన్ ఇస్తానని మోసం చేశారు. కాపులు మీ మీద కోపంగా ఉన్నా డిప్యూటీ సీఎం పవన్ వల్ల మీరు అధికారంలోకి వచ్చిన విషయం నిజం కదా. ఐనా మీరు ఈ కులం మీద రాగిపోతూనే ఉన్నారు. దయచేసి ఈ కులాన్ని ఈ రాష్ట్రం నుండి కట్టుబట్టలతో వేరే రాష్ట్రాలకు పంపించండని లేఖలో పేర్కొన్నారు.

## కుక్క కాటుకు గురయిన చిన్నారి

**- చికిత్స పొందుతూ ఆసుపత్రిలో మృతి**

**- బంధువుల అందోళన**



**కామారెడ్డి** ప్రభుత్వ ఆసుపత్రిలో రేబిస్ ఇంజెక్షన్ వికటించి చిన్నారి మృతి చెందాడు, అందుకు వైద్యుల నిర్లక్ష్యమే కారణమంటూ కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. రమేష్?అర్చన అనే దంపతులు కామారెడ్డి జిల్లా కొటాల్పల్లి గ్రామం నుండి బతుకుదెరువు కోసం తమ ఇద్దరు పిల్లలతో కామారెడ్డి పట్టణంలో స్థిరపడ్డారు. గత నెల 25వ తేదీన ఇంటి బయట ఆడుకుంటున్న తమ కూతురు క్రితార్స(2)ను వీధి కుక్క కరవడంతో కామారెడ్డిలో బోధనాసుపత్రికి తల్లిదండ్రులు తీసుకెళ్లారు. ఇటీవల మూడవ డోస్ వ్యాక్సిన్ తీసుకుని ఇంటికి వెళ్లాక చిన్నారి అస్వస్థతకు గురవ్వడంతో, సమీపంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.
ప్రైవేటు ఆసుపత్రిలో చిన్నారికి పల్స్ పడిపోయిందని చెప్పడంతో తిరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా, అప్పటికే చిన్నారి మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. దీంతో వైద్యుల నిర్లక్ష్యంతోనే తమ కూతురు మరణించిందని, ఆసుపత్రి వద్ద ఆందోళనకు దిగారు.చిన్నారి తండ్రి ఫిర్యాదు మేరకు విధుల్లో ఉన్న వైద్యుడిపై పోలీసులు కేసు నమోదు చేసారు.

### ప్రజాభీష్టం మేరకు నిజాయితీగా

## ప్రజా సేవ చేస్తున్నా

**- అభివృద్ధిని చూసి ఓటేయండి**

**పెద్దపల్లి శాసనసభ్యులు విజయరమణ రావు**



**పెద్దపల్లి** ప్రజాభీష్టం మేరకు నిజాయితీ గా ప్రజా సేవ చేస్తున్నాననిఅభివృద్ధిని చూసి ఓటేయాలని పెద్దపల్లి శాసనసభ్యులు విజయరమణ రావు అన్నా రు. పెద్దపల్లి మున్సిపల్ పరిధి లోని 36 వార్డులకు గాను 33 వార్డులకు చెందిన కాంగ్రెస్ అ భ్యర్థులను ఎమ్మెల్యే విజయ రమణ రావు ప్రకటించారు. అనంతరం రంగంపల్లి 10వ వార్డు మాజీ కౌన్సిలర్ గాదె మాధవి కాంగ్రెస్ పార్టీలో చేరగా ఎమ్మెల్యే విజయరమ ణ రావు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల వివరాలు పూరేళ్ళ శైలజ (1 వార్డు), లక్ష్మి పస్తం (2 వార్డు), మొలగూరి కమల్ (3 వార్డు), కొమ్ము సుధాకర్ (4 వార్డు), గుజ్జుల కుమార స్వామి (5 వార్డు), కట్ట పద్మా వతి (6 వార్డు), ఈర్ల స్వరూప (7 వార్డు), ఎరుకల కల్పన (8 వార్డు), అక్కెపల్లి సుజాత (10 వార్డు), అనూష పూదరి (11 వార్డు), దొడ్డుపల్లి జగదీష్ (12 వార్డు), పాగల శ్రీకాంత్ (13 వార్డు), మహమ్మద్ అస్లానీ పర్వేజ్ (14 వార్డు), నేతెట్ల కొమురయ్య (15 వార్డు), నాంసాని శ్రీనివాస్ (16 వార్డు), తోట ఫణీందర్ (17 వార్డు), భూతగడ్డ సంపత్ (18 వార్డు), నల్లాల పద్మ (19 వార్డు), బండి రమ్యకృష్ణ (20) వార్డు), నూగిళ్ళ మల్లయ్య (21వార్డు), ఉప్పు స్వరూప (22 వార్డు), తాడూరి శ్రీమన్నారాయణ (23 వార్డు), కొట్టే స్వరూప (24 వార్డు), సూది మల్ల అమ్రేష్ (26 వార్డు), ఉను కొండ సరస్వతి (27 వార్డు), తూముల లత (28 వార్డు), ఇల్లందుల రజని (29 వార్డు), సాజిదాబాను (30 వార్డు), మంథని నర్సింగ్ (31 వార్డు), తిర్రీ శ్రీలత (32 వార్డు)బూతగడ్డ స్వప్న (33 వార్డు), దేవనంది రమాదేవి (35 వార్డు), ముస్కాన్ నాజ్ నయ్యర్ (36 వార్డు) ప్రకటించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా గెలిచిన రెండేళ్ల పాలనలో రూ.40 కోట్లతో సీసీ రోడ్లు, మురికి కాలువలు, మౌళిక వసతుల కల్పన పనులు పూర్తి చేశామని పేర్కొన్నారు. పట్టణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఆర్డీఓ కార్యాలయం ఆవరణలో పాత వాటర్ ట్యాంక్ స్థానంలో కొత్తగా వాటర్ ట్యాంక్, చందపల్లి డబుల్ బెడ్ రూం ప్రాంతంలో వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులు చేస్తున్నామ ని తెలిపారు. రూ 62.50 కోట్లతో అభివృద్ది పనులు ప్రారంభించామని, మరో 15 కోట్ల నిధులు మంజూరు చేయించానని తెలిపారు. వీ టిని ప్రజల అవసరాలను గుర్తించి నిధులు కేటాయిస్తాన ని పేర్కొన్నారు. పెద్దపల్లి పట్టణ అభివృద్ధికి రూ 77.50 కోట్లతో అభివృద్ది పనులు చేపట్టామని పేర్కొన్నారు. ఇం టిగ్రేటెడ్ మార్కెట్ ఆధునీకర ణ కోసం రూ 7.5 కోట్లు కేటాయించినట్లు వివరించా రు.

క్రీడల కోసం ప్రత్యేక చొరవ తీసుకుంటు న్నానని ఇందులో భాగంగా వ్యవసా య మార్కెట్ ఆవరణలో ఇండోర్ బ్యాడ్మింటన్ షటిల్ స్టేడియం ఏర్పాటుకు డిఎం ఎఫ్ టీ నుండి రూ 2.5 కోట్లు కేటా యించి పనులు చేపట్టిన ట్లు చెప్పారు. రూ.80 కోట్లతో పెద్దపల్లి బైపాస్ రోడ్డు టెండర్లు పూర్తి చేశామని త్వరలోనే పనులు ప్రారంభిస్తామని పేర్కొన్నారు. బైపాస్ నిర్మాణా నికి మరో 70 కోట్లు అవస రమని, నిధులు మంజూరి చేయిస్తానని తెలిపారు. ప్రభు త్వ ఆసుపత్రిని విస్తరించి ఆధునీకరించామని చెప్పారు. 50 నుండి 100 పడకల విస్తరించి ఏంఆర్ఐ, సిటీ స్కాన్ లు ఏర్పాటుకు చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. బస్ డిపోకు 4ఎకరాల 32 గుంటలు కేటాయించి పనులు శరవేగం గా కొనసాగుతున్నా యని తెలిపారు. రాఘ వాపూర్ లో కోర్టు భవనానికి 10 ఎకరాలు కేటాయించి రూ. 80 కోట్లు మంజూరు చేశామని తెలిపా రు. పట్టణంలోని శివారు ప్రాం తాల్లో అభివృద్ధికి ప్రణాళిక ప్రకారం కృషి చేస్తున్నట్లు తెలిపారు. అధికార పార్టీ అభ్యర్థులనే కౌన్సిలర్లుగా గెలిపిస్తే అభివృద్ది సాధ్యమ న్నారు. అభివృద్ధికి ప్రజలు పట్టం కట్టాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్ అభ్యర్థులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీలను ఓడించేందుకు ఒక్కటైనా దొరలు

**- బీసీ బిడ్డపై అవిశ్వాసం... దొర బిడ్డపై మమకారం**

**- మున్సిపల్ ఏఐఎఫ్ బీ అభ్యర్థులను గెలిపించాలి**

**- మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి కొలిపాక శ్రీనివాస్ ముదిరాజ్**



**పెద్దపల్లి** బీసీలను ఓడించేందుకు దొరలు ఒక్కటిగా మారారని బీసీ బిడ్డపై అవిశ్వాసం పెట్టిన చరిత్ర ప్రస్తుత ఎమ్మెల్యేకు దక్కిందని అలాగే పెద్దపల్లికి చెందిన మరో దొర బిడ్డపై మాత్రం మమకారం ఎందుకు కని పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి కొలిపాక శ్రీనివాస్ ముదిరాజ్ ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఆయన 26 వార్డులకు చెందిన పలువురు అభ్యర్థులను ప్రకటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి మున్సిపాలిటీలో పోటీచేసే సింహం గుర్తు అభ్యర్థులను గెలిపించి మార్పుకు శ్రీకారం చుట్టాలని ఏఐఎఫ్బీ పార్టీ చైర్మెన్ అభ్యర్థి కొలిపాక శ్రీనివాస్ పట్టణ ప్రజలను అభ్యర్థించారు. హామీలు అమలు చేయలేని కాంగ్రెస్, ప్రశ్నించలేని బీఆర్ఎస్, బీజేపీలను ఓడించి బుద్ధిచెప్పాలన్నారు. మరోసా రి మోసపోతే గోసపడుతామ ని, ప్రజల పక్షాన ప్రశ్నించే సింహం గుర్తు అభ్యర్థులను గెలిపించాలన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలు కలిసిపోయి పట్టణ ప్రజలను మోసం చేస్తున్నాయ న్నారు. అధికార పార్టీ చేసే తప్పిదాలను ప్రశ్నించాల్సిన ప్రతిపక్ష పార్టీ అధికార పార్టీతో ములాఖాత్ విషయం ప్రజలు గుర్తించాలన్నారు. దీనికి నిదర్శనం సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మెన్ పై అవిశ్వాస తీర్మాణం పెట్టి బీసీ బిడ్డను గద్దె దించారని, కానీ పెద్దపల్లి మున్సిపాలిటీలో మాత్రం మాజీ ఎమ్మెల్యే కో డలు పై ఎందుకు అవిశ్వాసం పెట్టలేదో చెప్పాలన్నారు. వారిందరూ కలిసిపోయారు కాబట్టే ఓసీ బిడ్డపై అవిశ్వాసం పెట్టలేదన్నా విషయం పట్టణ ప్రజలు గమనించాలన్నారు. మాజీ ఎమ్మెల్యే వైఫల్యాలతో విసుగుచెందిన ప్రజలు, కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే రెండు సంవత్సరాల్లో ఎటువంటి అభివృద్ధి జరగలేదన్నారు. మోసాలు, అబద్దాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు బుద్ధిచెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తేనే నిధులు వస్తాయనుకోవద్దని, కేంద్రం, రాష్ట్రం నుంచి వచ్చే నిధులు నేరుగా మున్సిపాలిటీ కి వస్తాయన్న విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. అ లాగే తెలంగాణ జాగృతి అధ్యక్షులు కవితతో పట్టణంలో భారీ బహిరంగ సభ నిర్వహించి తాము చేయబోయే అభివృద్ధి పనులను ప్రకటిస్తామని తెలిపారు. కాంగ్రెస్ లో మున్సిపల్ అభ్యర్థులు బీ ఆర్ ఎస్ కు చెందిన వారేనని, మళ్ళీ వారిని గెలిపిస్తే దోపిడీకి హద్దులు లేకుండా పోతాయని పేర్కొన్నారు. ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్, తెలంగాణ జాగృతి తరుపున పెద్దపల్లి పట్టణంలోని పలు వార్డుల అభ్యర్థులను ప్రకటించగా, 2వ వార్డు నుంచి ములుమూరి కావేరి, 3 నుంచి కుక్క మల్లేష్, 4నుంచి ఆడెపు సుధాకర్, 5నుంచి తాండ్ర మహేష్, 6నుంచి కుంభం సునీతసంతోష్, 8నుంచి కుక్క భారతి, 10నుంచి పెర్కపూజ భాస్కర్, 12నుంచి గులం ఖాజాపాషా, 13 నుంచి ఎస్ తిరుమలరావు,14 నుంచి సాబీర్ ఖాన్, 15 నుంచి కొలిపాక శ్రీనివాస్, 17 నుంచి కొలిపాక చిరంజీవి, 18నుంచి కొలిపాక సంపత్, 20నుంచి గణపతి నిర్మల, 21 నుంచి బండారి సుమన్‌గౌడ్, 23 నుంచి జడల సురేందర్, 25 నుంచి కుక్క జ్యోతి, 26 కుక్క శ్రావణ్,29 నుంచి వేల్పుల రజిత, 30 నుంచి ముక్సదా బేగం, 32 మర్రిపల్లె జలజసతీష్, 33 నుంచి గంగుల సంధ్యారాణి, 34 నుంచి జమీరుద్దీన్,, 36 నుంచి రయిసా తబస్సుమ్‌లకు టికెట్ కేటాయిస్తూ చైర్మెన్ అభ్యర్థి కొలిపాక శ్రీనివాస్ ప్రకటించారు. ఈ సమావేశంలో పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కూచిపూడి నృత్యం భారతీయ సంస్కృతికి చిహ్నం

**- ''ఖని '' ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి గడ్డం శ్యామ్ కుమార్ గౌడ్**

**- నాట్య మయూరి ఉజ్వల కు సన్మానం.**



**గోదావరిఖని :** కూచిపూడి నృత్యం భారతీయ సంస్కృతికి నిజంగా ఒక చిహ్నం లాంటిదని గోదావరిఖని ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి గడ్డం శ్యామ్ కుమార్ గౌడ్ అన్నారు. ఆదివారం స్థానిక కోదండ రామాలయం ఆవరణలో జరిగిన ప్రత్యేక కార్యక్రమం సందర్భంగా జనవరి 26 గణతంత్ర దినోత్సవం వేడుకల్లో కూచిపూడి నృత్య ప్రదర్శన చేసిన నృత్య ఖని వ్యవస్థాపకురాలు గుమ్మడి ఉజ్వల ను గడ్డం శ్యామ్ కుమార్ సన్మానించారు.

ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దేశ రాజధాని ఢిల్లీలో ప్రతి సంవత్సరం నిర్వహించే రిపబ్లిక్ డే సందర్భంగా కూచిపూడి నృత్య ప్రదర్శనకు తెలంగాణ రాష్ట్రం నుండి 30 మంది నృత్య కళాకారులు ఎంపిక చేయగా పారిశ్రామిక ప్రాంతానికి చెందిన ఉజ్వల ఆ ప్రదర్శనకు ఎంపిక కావడం, ఆ ప్రదర్శన విజయవంతమై ప్రముఖుల మన్ననలు పొందడం గర్వకారణం అన్నారు.సంప్రదాయ కళలను మరచిపోతున్న ఈరోజుల్లో కూచిపూడి నృత్యన్నీ మరింత విస్తరింపజేసేందుకు ఉజ్వల చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. కూచిపూడి నృత్యంలో మాస్టర్ డిగ్రీ పూర్తి చేసిన ఉజ్వల గడిచిన రెండు దశాబ్దాలుగా పారిశ్రామిక ప్రాంతంలో నృత్య ఖని ని పేరుతో వందలాది మందికి కూచిపూడి నృత్యం లో శిక్షణ ఇస్తున్నారని, నృత్య ప్రదర్శన లో ఉజ్వల ది అద్భుతమైన అభినయం అని అయన పేర్కొన్నారు. భవిష్యత్తులో ఉజ్వల మరిన్ని ప్రదర్శనలు ఇచ్చి రాష్ట్రనికి, మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని అయన ఆకాంక్షించారు. ఉజ్వలకు ఎల్లవేళల సహకారంగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో గుమ్మడి పెద్దలు, నిర్మలాదేవి, తగరపు శంకర్, రమేష్ తో పాటు విద్యార్థినిలు పాల్గొన్నారు

### ఘనంగా ప్రకాశం జిల్లా

## అవిర్భావ దినోత్సవం

**ఒంగోలు** జిల్లా 57వ అవిర్భావ దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రకాశం భవనంలో ప్రకాశం పంతులు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి మంత్రి బాల వీరంజనేయులు స్వామి,జిల్లా కలెక్టర్లు రాజబాబు ఎస్పీ హర్షవర్ధన్ కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి డోల మాట్లాడుతూ గుంటూరు, నెల్లూరు, కర్నూలు జిల్లాల పరిధిలోని మూడు ముక్కలతో కొత్త జిల్లా ఏర్పాటు చేశారు.గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన పునర్విభజనతో మళ్లీ మూడు ముక్కలైంది. తాజాగా ఏర్పాటైన మార్కాపురం జిల్లాతో మరింత చిక్కినా...అభివృద్ధి పరంగా ఎన్నో అడుగులు ముందుకు వేసింది. కందుకూరు తో పాటు రామాయపట్నం పోర్టు ప్రకాశంలో కలవడం తో జిల్లా మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అద్దంకి రెవిన్యూ డివిజన్ గా మారిందని, ఉమ్మడి ప్రకాశంలో ఉన్న వెలిగొండ ప్రాజెక్టు తో జిల్లా సస్యశ్యామలం గా మారబోతుందని తెలిపారు.చంద్రబాబు నాయుడు సారథ్యంలో జిల్లాకు అనేక పరిశ్రమలు రాబోతున్నాయి దొనకొండ పారిశ్రామిక కేంద్రం గా అభివృద్ధి చెందుతుందని తెలిపారు.

### డిమాండ్ల పరిష్కారానికి

## విద్యుత్ మీటర్ రీడర్ల ధర్నా

**విజయవాడ** విద్యుత్ మీటర్స్ రీడర్స్ తమ డిమాండ్ల కోసం అందోళన తీవ్రతరం చేసారు. తమ డిమాండ్లను పరిష్కరించాలని విజ్ఞప్తి చేసారు. ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ధర్నాకు దిగారు. ఛలో విజయవాడకి విద్యుత్ మీటర్స్ రీడర్స్ భారీగా వచ్చారు. గత ఐదు రోజులుగా రీడర్స్ దీక్షలు చేస్తున్నారు. విద్యుత్ మీటర్ రీడర్స్ కి ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.

## హుస్నాబాద్ మున్సిపాలిటీ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా మంత్రి పొన్నంఎన్నికల ప్రచారం



**హుస్నాబాద్** హుస్నాబాద్ మొదటి వార్డులో ని కేవీ కాలని లోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సాగర్ కి మద్దతుగా మంత్రి పొన్నం ప్రభాకర్ సోమవారం డోర్ టూ డోర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉన్నికల ప్రచారంలో గడపగడప కి వెళ్తూ మహిళలు, చిన్నారులను , వృద్ధులను ఆత్మీయంగా పలకరిస్తూ ప్రజా పాలన ప్రభుత్వం లో చేపట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరించారు. హుస్నాబాద్ ను రాష్ట్రంలోనే అగ్రగామిగా ఉంచేలా అనేక కార్యక్రమాలు జరుగుతున్నాయని.. హుస్నాబాద్ మున్సిపాలిటీ లో సీసీ రోడ్లు , డ్రైనేజీ నిర్మాణాలు , తాగునీటి, వ్యవస్థ ,ఎల్లమ్మ చెరువు సుందరీకరణ అభివృద్ధి,కొత్త చెరువు సుందరీకరణ అభివృద్ధి పనులు, అర్బన్ ఫారెస్ట్ పార్క్ తను చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు వివరించారు. ప్రభుత్వానికి అండగా ఉండాలని హుస్నాబాద్ లో ఉన్న 20 వార్డులను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే తనకి మరింత మద్దతు ఉంటుందని అన్నారు.ప్రజా పాలన ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇళ్లు ,సన్న బియ్యం,రేషన్ కార్డులు పంపిణీ,ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్, సన్న వడ్లు కి 500 బోనస్ , రైతు భరోసా, రైతు రుణమాఫీ,మహిళలకు వడ్డీలేని రుణాలు, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యం తో ప్రత్యేక పథకాల అమలు ,మహిళలకు ఇందిరమ్మ చీరలు ,ఉద్యోగాల భర్తీ తదితర పథకాలను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఇంటింట ప్రచారం నిర్వహించారు.

## డ్రగ్స్‌పై దండ యాత్ర

**- ఏడవ రోజు సైకిల్ యాత్ర ప్రారంభం**

**విజయవాడ** రోజు రోజుకి పెరుగుతున్న ప్రజాధారణతో డ్రగ్స్ పై దండయాత్ర ఏడవ రోజు సైకిల్ యాత్ర కార్యక్రమం ప్రారంభం అయింది. విద్యా సంస్థలు, ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సైకిల్ యాత్రలో పాల్గొని స్వాగతం పలికారు. కళాశాల విద్యార్థినులు ర్యాలీలో పాల్గోన్నారు. డ్రగ్స్ వల్ల జీవితాలు ఎలా పాడవుతాయో తెలుసుకున్న వాళ్ళే ఇప్పుడు ఇతరులను కాపాడే యోధులుగా మారి ఈ యాత్రలో భాగస్వాములు అవుతూ డ్రగ్స్ సరదా కాదు మరణ శాసనం అనే నినాదంతో ఈ రోజు సూర్యారావు పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని చెర్రీస్ బార్ జంక్షన్ వద్ద నుండి సైకిల్ ర్యాలీని ప్రారంభించడం జరిగింది.

## ఉమెన్ సివిల్ రైట్స్ పేరిట వ్యభిచార రాకేట్

హైదరాబాద్ ఉమెన్ సివిల్ రైట్స్ అనే స్వచ్ఛంద సంస్థ ను నడిపిస్తూ మహిళల లైంగిక, దోపిడి. మహిళల అక్రమ రవాణ లాంటి అనైతిక కార్యాక్రమాలు పాల్పడుతూన్న పాతబస్తి బాబానగర్ కు చెందిన లోఫరో తో తమకు ప్రాణాహాని ఉందని భాధితులు తెలిపారు హైదరూడలోని ఎన్ఎస్ఎస్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పౌర హక్కుల ప్రజా సంఘం(పీయూసీఎల్) ఆధ్యక్షురాలు జయవింధ్యాల భాధితులు మహ్మద్ అమీర్ షరీఫ్, అబ్దులు వాసీమ్, అఫ్రష్ ఉన్నీసా, మహ్మద్ ఇబ్రహీంలతో కలిసి ఆమె మాట్లాడారు. ఉమెన్ సివిల్ రైట్స్ పేరిట సంఘం నడుపుతూ యువతులకు ఆశ చూపిస్తూ అరబ్ దేశాలతో పాటు ముంబాయ్, పూణే నగరాలకు తరలించి వ్యభాచార రాకేట్ నిర్వహిస్తున్నారని ఆమె ఆరోపించారు. ప్రస్తుతం సదరు సంస్థ బండ్లగూడ తదితర ప్రాంతాలలో మహిళ సేవా పేరిట ఆమాయక మహిళలను మోసం చేస్తూ రహస్యంగ చట్టవిరుద్ధ కార్యకాలపాలకు పాల్పడుతుందని తెలిపారు.

అయితే ఈ విషయంపై పోలీసులతకు సమాచారం ఉన్న వారు చూసిచుడనట్లు వ్యవహరిస్తు నిలోఫర్ బేగంకు వత్తాస్తు పలుకుతున్నారని తెలిపారు. ఆమె రహస్యలు తెలిసిన భాదితులను హాత్య చేసేందుకు ఆమె కుమారులు, అనుచారులతో కుట్ర పన్నుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తమను హత్య చేసేందుకు రెక్కి చేస్తూ భాదితులను భయభ్రాంతులకు గురుచేస్తున్నరని తెలిపారు. ఈ విషయంపై స్థానిక కంచన్బాగ్ పోలీసులకు, ఇతర పోలీసు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకునే పాపన పోవడంలేదని వాపోయ్యారు. మహిళ సేవ ముసుగులో పాతబస్తీలో విస్తరిస్తున్న ఉమెన్ ట్రాఫికింగ్పై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, అలగే ఉమెన్ ట్రాన్స్ఫోర్సు ఏర్పాటు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. నాలుగు కుటుంబాల బాధితులకు ప్రాణాహాని ఉందని వారికి రక్షణ కల్పించాలని కోరారు.

### విద్యారంగ సమస్యల పరిష్కారంలో

# కేంద్ర ప్రభుత్వం విఫలం

**- విద్యకు 6 శాతం జీడీపీ నిధులు అమలు కాలేదేందుకు?**

**- ఏఐఎస్బి రాష్ట్ర నాయకులు : అతికం రాజశేఖర్ గౌడ్**



కరీంనగర్ (ప్రశ్న న్యూస్) విద్యారంగాన్ని బిజెపి కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా నిర్లక్ష్యం చేస్తోందని ఏఐఎస్బి రాష్ట్ర నాయకులు అతికం రాజశేఖర్ గౌడ్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిడిపి వాటా ప్రకారం విద్యకు కేటాయించాల్సిన నిధులు కూడా కేటాయించకపోవడం బాధాకరమన్నారు.కేంద్రీయ ప్రైవేటు యూనివర్సిటీలకు విచ్చలవిడిగా అనుమతులు మంజూరు చేస్తూ, కార్పోరేట్ సంస్థలకు పెద్దపీట వేస్తున్నారని విమర్శించారు. విద్యారంగానికి తగిన నిధులు కేటాయించకుండా ప్రైవేటీకరణకు ప్రాధాన్యం ఇస్తున్నారని దుయ్యబట్టారు.జాతీయ విద్యా విధానం--2020 ప్రకారం విద్యపై జిడిపిలో 6 శాతం నిధులు కేటాయిస్తామని ప్రకటించినప్పటికీ, ఆ మేరకు నిధులు కేటాయించలేదని పేర్కొన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని అన్నారు.ఈ కార్యక్రమంలో అనిల్ గౌడ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# 63 వ డివిజన్ అభివృద్ధి, సంక్షేమం దిశగా కృషి చేస్తా

**- 63 వ డివిజన్ కార్పోరేటర్ అభ్యర్థి : శ్రీధర్ రాజు**

**- ఫార్వార్డ్ బ్లాక్ కండువా కప్పుకున్న బీసీ ఉద్యమ నేత : శ్రీధర్ రాజు**



కరీంనగర్ (ప్రశ్న న్యూస్) జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేశిపెద్ది శ్రీధర్ రాజు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలో చేరారు. కరీంనగర్‌లో సోమవారం జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ అంబటి జోజి రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయనను కరీంనగర్ నగరపాలక సంస్థ 63వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థిగా ప్రకటించారు. బీసీ వర్గాల సంక్షేమానికి శ్రీధర్ రాజు చేసిన సేవలను నాయకులు ప్రశంసించారు. పార్టీ అభివృద్ధికి ఆయన చేరిక తోడ్పడుతుందని తెలిపారు. శ్రీధర్ రాజు పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, 63వ డివిజన్‌లో గెలుపే లక్ష్యమని అన్నారు.

# నిరంతర అధ్యయనమే విజయానికి మార్గం

**మెట్‌పల్లి సీనియర్ సివిల్ జడ్జి: నాగేశ్వరరావు**

**ల్యాండ్‌మార్క్ తీర్పులకు ప్రేరణగా నిలిచిన జడ్జి నాగేశ్వరరావుకు ఘన సన్మానం**

**జడ్జి నాగేశ్వరరావు ప్రతిభకు బార్ అసోసియేషన్ అభినందనలు**




మెట్‌పల్లి (ప్రశ్న న్యూస్) ఉమ్మడి కరీంనగర్ జిల్లా మంథని ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్‌గా పనిచేసిన సమయంలో పోలీసుల ఫర్దార్ ఇన్వెస్టిగేషన్‌పై డి. నాగేశ్వరావు రాసిన ఆర్టికల్‌ను ఆధారంగా తీసుకుని అలహాబాద్ హైకోర్టు, భారత సుప్రీంకోర్టు ల్యాండ్‌మార్క్ తీర్పులు వెలువరించిన నేపథ్యంలో, ప్రస్తుతం జగిత్యాల జిల్లా మెట్‌పల్లి సీనియర్ సివిల్ జడ్జిగా విధులు నిర్వహిస్తున్న ఆయనను సోమవారం మెట్‌పల్లి బార్ అసోసియేషన్ ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కంతి మెహన్ రెడ్డి మాట్లాడుతూ, ఒక మెజిస్ట్రేట్ రచనను సుప్రీంకోర్టు గుర్తించడం అరుదైన విషయమని, నాగేశ్వరావు మెట్‌పల్లిలో సేవలు అందించడం గర్వకారణమన్నారు. అనంతరం జడ్జి నాగేశ్వరావు మాట్లాడుతూ నిరంతర అధ్యయనం, రచనతో లక్ష్యాలు సాధ్యమని తెలిపారు. సన్మానం చేసిన బార్ అసోసియేషన్ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్, అడిషనల్ పీపీ చెర్లపల్లి ఆనంద్ గౌడ్, అసిస్టెంట్ పీపీలు జి. ప్రణయ్, అబ్దుల్ హాఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలో మహాశివరాత్రి జాతర ఏర్పాట్లు ప్రారంభం

**- రాష్ట్రవ్యాప్తంగా వాల్ పోస్టర్లతో ప్రచారం వేగం**

**- భక్తులకు మెరుగైన సదుపాయాలే లక్ష్యం**

**- ఆలయ పర్యవేక్షకులు : శ్రీనివాస్ శర్మ**




వేములవాడ (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో రాబోయే మహాశివరాత్రి జాతర కోసం ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంతో పాటు జాతర నిర్వహణకు సంబంధించిన పనులను దేవస్థానం అధికారులు దశలవారీగా చేపడుతున్నారు.మహాశివరాత్రి జాతరకు భక్తులను ఆహ్వానించేందుకు తెలంగాణ వ్యాప్తంగా వాల్ పోస్టర్ల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈనెల ఫిబ్రవరి 14, 15, 16 తేదీలలో జరగనున్న జాతర సందర్భంగా తొలి ఆహ్వాన వాల్ పోస్టర్‌ను ఆలయ పర్యవేక్షకులు జి. శ్రీనివాస్ శర్మ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ మాట్లాడుతూ, వేములవాడ రాజన్న దర్శనానికి ప్రతి సంవత్సరం లక్షలాది మంది భక్తులు తరలివస్తారని, ఈసారి కూడా అదే స్థాయిలో రద్దీ ఉంటుందని అంచనా వేస్తున్నామని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు.జాతర తేదీలు, పూజా కార్యక్రమాల వివరాలు ప్రతి భక్తునికి సులభంగా చేరేలా రాష్ట్రం నలుమూలలలో వాల్ పోస్టర్లు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. భక్తుల కోసం తాగునీరు, పారిశుద్ధ్యం, దర్శన ఏర్పాట్లు, క్యూలైన్లు వంటి సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు పేర్కొన్నారు.భక్తులు విశ్వాసంతో వచ్చే ఈ మహోత్సవాన్ని విజయవంతం చేయడానికి దేవస్థానం అన్ని శాఖల సమన్వయంతో పనిచేస్తోందని శ్రీనివాస్ శర్మ స్పష్టం చేశారు.

## దర్గాలో లంగర్ ఖానా ప్రారంభించిన మంత్రి ఫరూక్

నెల్లూరు కసుమూరు దర్గాలో లంగర్ ఖానా అన్నదానం, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను మంత్రి ఫరూక్ ప్రారంభించారు.దేశ నలుమూలల నుంచి ఇక్కడకు భక్తులు వస్తుంటారు...అన్నదానం ఎంతో మంచి కార్యక్రమం అని,యువతకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ప్రారంభించామని,ఈ స్కిల్ డెవప్మెంట్ సెంటర్ల ఏర్పాటుకు వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ ప్రత్యేక చొరవ చూపారని,మహిళల ఆర్థికాభివృద్ధితోనే సాధికారత సాధ్యమని మొదటి నుంచి సీఎం చంద్రబాబు నాయుడు చెబుతుంటారని,కసుమూరులో 1450 మందికి శిక్షణ ఇవ్వడంతో పాటు కుట్టుమిషన్లు అందించబోతున్నారని చెప్పారు.

## వైభవంగా జగన్నాథ రథయాత్ర

**నెల్లూరు** ఆధ్యాత్మిక నగరి నెల్లూరులో 13వ జగన్నాథ రథయాత్ర అత్యంత వైభవంగా జరిగింది. ఇస్కాన్ ఆధ్వర్యంలో ఏటా నిర్వహించే ఈ భారీ శోభాయాత్రతో నగరం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.నెల్లూరు కలెక్టర్ ఆఫీస్ సెంటర్ వద్ద ప్రత్యేక పూజలతో రథయాత్ర ప్రారంభమై రాత్రి వరకుసాగింది. జగన్నాథుడు, బలభద్రుడు, సుభద్ర దేవి విగ్రహాలను అత్యంత సుందరంగా అలంకరించారు. ఈ సందర్భంగా పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## విశాఖ చేరుకున్న మత్స్యకారులు

**విశాఖపట్నం** బంగ్లాదేశ్ చెరలో చిక్కుకున్న విశాఖ, విజయనగరం జిల్లాలకు చెందిన 9 మంది మత్స్యకారులు విశాఖ ఫిషింగ్ హార్బర్‌కు చేరుకున్నారు. ప్రభుత్వ చొరవతో విడుదలైన వీరిని స్థానిక మత్స్యకార నాయకులు, ఫిషింగ్ విభాగం అధికారులు, పోలీసులు, నేవీ సిబ్బంది, జనసేన నాయకులు స్వాగతించి ధైర్యం చెప్పారు.విశాఖ చేరుకున్న మత్స్యకారులకు కుటుంబ సభ్యులు ఘనస్వాగతం పలికి, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# అంబటికి రిమాండ్

**గుంటూరు** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిపై అసభ్య వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి, వైకాపా నేత అంబటి రాంబాబుకు గుంటూరు ప్రత్యేక జూనియర్ సివిల్ న్యాయస్థానం 14 రోజుల పాటు జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. ఆదివారం రాత్రి న్యాయమూర్తి జి.స్రవంతి ఈ ఉత్తర్వులు జారీ చేశారు. శనివారం గుంటూరులోని గోరంట్ల వద్ద అంబటి రాంబాబు వాహనంలో వెళ్తూ పోలీసులతో పాటు ముఖ్యమంత్రిపై వ్యక్తిగత దూషణలకు పాల్పడిన ఘటన తీవ్ర దుమారం రేపింది. దీనిపై ౹ఆఖ శ్రేణులు అంబటి ఇల్లు, కార్యాలయంపై దాడి చేశాయి.

## జోగి రమేష్ ఇంటిపై టీడీపీ దాడి

**విజయవాడ** కృష్ణా జిల్లా ఇబ్రహీంపట్నంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. మాజీ మంత్రి, వైసీపీ నేత జోగి రమేష్ ఇంటిపై టీడీపీ కార్యకర్తలు దాడి చేశారు. జోగి రమేష్ ఇంటిపై రాళ్లు రువ్వటంతో పాటుగా.. నిప్పు పెట్టినట్లు సమాచారం. అయితే ఆ సమయంలో జోగి రమేష్ ఇంట్లో లేనట్లు తెలిసింది. దాడి జరిగిన సమయంలో జోగి రమేష్ తిరుపతిలో ఉన్నారు. అయితే జోగి రమేష్ భార్య, జోగి రమేష్ తండ్రి ఇంట్లోనే ఉన్నట్లు తెలిసింది. మంత్రి నారా లోకేష్ మీద జోగి రమేష్ చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ టీడీపీ శ్రేణులు ఆందోళన చేపట్టాయి. ఈ క్రమంలోనే కొంతమంది జోగి రమేష్ ఇంటి మీద దాడికి పాల్పడినట్లు సమాచారం. దీంతో పోలీసులు అక్కడకు చేరుకుని పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నం చేశారు.

## జనగణన గెజిట్‌లో ఓబీసీల ప్రస్తావన లేదు

**హైదరాబాద్** జాతీయ జన గణన కోసం కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన గెజిట్ లో ఓబీసీల ప్రస్తావనే లేకపోవడం దారుణమని తెలంగాణ బిసి జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం జన గణనలో కుల గణన చేపడతామని చెప్పి , ఇప్పుడు బీసీలను తడిగుడ్డతో గొంతు కోసిందన్నారు. హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో... గెజిట్ ప్రతులను చించివేసి నిరసనను తెలిపారు. ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... కుల గణనలో కేవలం ఎస్సి , ఎస్టీల లెక్కలను తీస్తున్నారని , బిసిల లెక్కలు తెలియకపోవడం వల్ల అన్యాయానికి గురవుతున్నామన్నారు. జాతీయ కుల గణన అనంతరం... 33 శాతం మహిళ రిజర్వేషన్ల బిల్లు అమలు , నియోజకవర్గల పునర్విభజన చేపట్టనున్నారని తెలిపారు. బిసిల లెక్కలు తెలియకపోతే మహిళ బిల్లులో బిసి మహిళల సబ్ కోటా ఎలా కల్పిస్తారని ప్రశ్నించారు. ఈ విషయంలో ఓబీసీ కేంద్ర మంత్రులు నోరువిప్పాలని డిమాండ్ చేశారు. జన గణన గెజిట్ లో ఓబీసీ ఆప్షన్ చేర్చాలని ... లేనిపక్షంలో పార్లమెంట్ ముట్టడిస్తామని జాజుల స్పష్టం చేశారు.

# సుప్రీంకోర్టులో తెలంగాణ సర్కార్‌కు షాక్

**- సోషల్ మీడియాలో పోస్టులపై క్రిమినల్ కేసులు**

**- పోలీసులు తీరు తప్పుపడుతూ తెలంగాణ హైకోర్టు**

**- హైకోర్టు తీర్పుపై అప్పీల్ తిరస్కరించిన సుప్రీం**



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) సోషల్ మీడియాలో చేస్తున్న రాజకీయ పోస్టులపై గతంలో తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. వివిధ ప్రాంతాల్లో పలువురుపై క్రిమినల్ కేసులు నమోదు చేసింది. ఈ విషయం తెలంగాణ హైకోర్టుకు చేరింది. పోలీసులు తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన హైకోర్టు రాజకీయ విమర్శలు చేసినంత మాత్రాన, క్రిమినల్ కేసులు పెట్టడానికి వీలు లేదంటూ మార్గదర్శకాలు జారీ చేసింది. ఈ తీర్పును సుప్రీం కోర్టులో సవాల్ చేసిన తెలంగాణ సర్కార్‌కు తాజాగా చుక్కెదురైంది. ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం తిరస్కరించింది. ఈ పిటిషన్‌ను సుప్రీం కోర్టు తిరస్కరించడంతో రాష్ట్ర ప్రభుత్వానికి పెద్ద ఎదురుదెబ్బ తగిలినట్లు అయింది. సంబంధం లేని వ్యక్తులు ఇచ్చే ఫిర్యాదుల ఆధారంగా రాజకీయ ప్రత్యర్థులపై కేసులు నమోదు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. తాజాగా పరిణామంతో ఇలాంటి ధోరణికి చెక్ పడుతుందని నిపుణులు చెబుతున్నారు. అయితే ఇలా విమర్శలు చేసిన వారిపై క్రిమినల్ కేసులు పెడితే వారి భావప్రకటన స్వేచ్ఛను హరించినట్లేనని అంటున్నారు.

**- హైకోర్టు జారీ చేసిన మార్గదర్శకాలు..**

- సోషల్ మీడియాలో రాజకీయ నాయకులను విమర్శిస్తే ఐపీసీ/బీఎన్ఎస్ సెక్షన్ల కింద కేసులు నమోదు చేయకూడదు. దీనికి సంబంధించి జారీ చేసిన మార్గదర్శకాలు పాటించాలి.
- బాధితులతో సంబంధం లేని థర్డ్ పార్టీ వ్యక్తులు ఇచ్చే ఫిర్యాదులపై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయడం చట్టవిరుద్ధం. వాక్ స్వాతంత్ర్యాన్ని కాపాడాల్సిన బాధ్యత పోలీసులపై ఉంది. కేవలం విమర్శలకే అరెస్టులకు పాల్పడటం సరికాదు.
- పరువు నష్టానికి సంబంధించిన ఫిర్యాదులపై.. పోలీసులు నేరుగా ఎఫ్ఐఆర్ నమోదు చేయకూడదు. బాధితులను మేజిస్ట్రేట్‌ను ఆశ్రయించాల్సిందిగా సూచించాలి. బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 174(2) కింద మేజిస్ట్రేట్ జారీ చేసిన ఆదేశాల ప్రకారమే పోలీసులు చర్యలు తీసుకోవాలి.
- ప్రతి సందర్భంలోనూ యాంత్రికంగా అరెస్టులు చేయకూడదు. దీనికి సంబంధించి అర్నేష్ కుమార్ వర్సెస్ బిహార్ కేసులో.. సుప్రీం కోర్టు ఇచ్చిన మార్గదర్శకాలను తప్పక పాటించాలి.
- రాజకీయ ప్రేరేపిత పోస్టులు లేదా ఇతర సున్నితమైన వ్యక్తీకరణలకు సంబంధించిన ఫిర్యాదులపై ఎఫ్ఐఆర్ నమోదు చేసే ముందు.. పబ్లిక్ ప్రాసిక్యూటర్ అభిప్రాయాన్ని తీసుకోవడం తప్పనిసరి. ఒక ఫిర్యాదు రాజకీయ ప్రేరేపితమైనదని తేలితే.. దర్యాప్తున కారణాలు లేవంటూ పోలీసులు కేసు మూసేయాలి.
- తీవ్ర నేరారోపణలు ఉన్న సందర్భాల్లో పోలీసులు కేసు నమోదు చేసే ముందుకు ప్రాథమిక విచారణ జరిపాలి. అందులో చట్టబద్ధమైన అంశాలు ఉన్నాయో లేదో నిర్ధరించుకోవాలి. ఎలాంటి చట్టబద్ధమైన ఆధారాలు లేకుండా, రాజకీయ విమర్శలపై కేసులు పెట్టకూడదు.
- హింస, ద్వేషం, లేదా అశాంతిని ప్రేరేపించే ప్రాథమిక ఆధారాలు ఉంటే తప్ప.. ఇలాంటి అంశాలకు సంబంధించి కేసులు ఫైల్ చేయొద్దు. ఈ విషయంలో కేదార్‌నాథ్ సింగ్ వర్సెస్ బిహార్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాలు తప్పక పాటించాలి.
- ఆర్టికల్ 19(1)(ఎ) కింద సాధారణ రాజకీయ విమర్శలకు రాజ్యాంగం రక్షణ కల్పిస్తుంది. ఒక పోస్ట్ లేదా ప్రసంగం.. హింసను ప్రేరేపించేలా లేదా శాంతిభద్రతలకు తక్షణ ముప్పు కలిగించేలా ఉన్నప్పుడు మాత్రమే పోలీసులు చట్టాన్ని అమలు చేయవచ్చు.

# బాక్సాఫీస్‌పై 'బోర్డర్ 2' దూకుడు..

## రూ.300 కోట్ల క్లబ్‌లోకి ఘనంగా ఎంట్రీ




బాలీవుడ్‌లో క్లాసిక్ వార్ డ్రామాగా నిలిచిన 'బోర్డర్' చిత్రానికి సీక్వెల్‌గా వచ్చిన 'బోర్డర్ 2' బాక్సాఫీస్ వద్ద జైత్రయాత్రను కొనసాగిస్తోంది. సన్నీ డియోల్ ప్రధాన పాత్రలో, అనురాగ్ సింగ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ పీరియడ్ వార్ డ్రామా ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటోంది. దేశభక్తి భావోద్వేగాలు, యుద్ధ సన్నివేశాల భీకరత, సాంకేతిక నైపుణ్యం ఈ చిత్రాన్ని భారీ హిట్ దిశగా నడిపిస్తున్నాయి.విడుదలైన 10వ రోజుకే ఈ సినిమా కీలక మైలురాయిని అందుకుంది. ముఖ్యంగా రెండో ఆదివారం రోజున బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లను నమోదు చేయడం ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యపరుస్తోంది. రెండో ఆదివారం ఒక్కరోజే సుమారు రూ.24.22 కోట్ల నెట్ కలెక్షన్లు సాధించడంతో ఈ చిత్రం భారత్‌లో ప్రతిష్టాత్మకమైన రూ.300 కోట్ల క్లబ్‌లోకి అడుగుపెట్టింది. తాజా గణాంకాల ప్రకారం, దేశవ్యాప్తంగా ఈ సినిమా మొత్తం నెట్ వసూళ్లు రూ.301.89 కోట్లకు చేరుకున్నట్లు సమాచారం. అయితే అసలైన పరీక్ష ఇప్పుడే ప్రారంభమవుతుందని ట్రేడ్ విశ్లేషకులు భావిస్తున్నారు. వారాంతపు హైప్ తర్వాత సోమవారం నుంచి కలెక్షన్లు తగ్గే అవకాశం ఉండటంతో, దీర్ఘకాలంలో సినిమా ఎంత స్థాయిలో రాణిస్తుందనేది ఆసక్తికరంగామారింది.అయినప్పటికీ మొదటి రెండు వారాల్లోనే ఈ స్థాయి వసూళ్లు సాధించడం 'బోర్డర్ 2'కు ఉన్న క్రేజ్‌ను స్పష్టంగా చూపిస్తోంది. ఇదిలా ఉంటే, ఈ చిత్ర విజయోత్సాహంలోనే మేకర్స్ మరో కీలక ప్రకటన చేశారు. 'బోర్డర్ 3' ను కూడా అధికారికంగా ప్రకటిస్తూ అభిమానులకు సర్‌ప్రైజ్ ఇచ్చారు. టీ-సిరీస్ ఫిల్మ్స్ మరియు జెపి ఫిల్మ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ భారీ ప్రాజెక్ట్‌లో వరుణ్ ధావన్, దిల్జీత్ దోసాంజ్, అహన్ శెట్టి, మోనా సింగ్, సోనమ్ బజ్వా తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నట్లు వెల్లడించారు. దీంతో 'బోర్డర్' ఫ్రాంచైజీపై ప్రేక్షకుల్లో మరింత ఆసక్తి పెరిగింది.మొత్తంగా చూస్తే, దేశభక్తి కథాంశంతో వచ్చిన 'బోర్డర్ 2' బాక్సాఫీస్ వద్ద తన సత్తా చాటుతూ, వరుస రికార్డులు సృష్టిస్తోంది. రాబోయే రోజుల్లో ఈ సినిమా ఇంకా ఎలాంటి మైలురాళ్లు చేరుకుంటుందో అనేది సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

# బ్రేకప్ వెనుక కారణాలు వెల్లడించిన మృణాల్ ఠాకూర్

## - ఆయనే నన్ను వదిలేసి వెళ్లాడు

స్టార్ హీరోయిన్ మృణాల్ ఠాకూర్ తాజాగా నటించిన బాలీవుడ్ చిత్రం 'దో దీవానే శహర్ మే' మరో రెండు వారాల్లో ప్రేక్షకుల ముందుకు రానున్న నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్నారు. ఈ క్రమంలో ఆమె ఇచ్చిన ఓ ఇంటర్వ్యూ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ముఖ్యంగా తన మాజీ ప్రేమ వ్యవహారం గురించి మృణాల్ చేసిన వ్యాఖ్యలు నెటిజన్ల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఇంటర్వ్యూలో మాట్లాడిన మృణాల్ తన గత రిలేషన్‌షిప్ గురించి ఓపెన్‌గా స్పందించారు. "నేను సినిమాల్లోకి రావడం అతనికి అస్సలు నచ్చలేదు. నేను చాలా దూకుడుగా ఉంటానని, నాతో లైఫ్ కొనసాగించలేనని చెప్పి బ్రేకప్ చెప్పాడు. అయితే అతను బ్రేకప్ చెప్పినందుకు నేను బాధపడలేదు. కానీ అతని ఆలోచనా విధానంపై మాత్రం జాలి వేసింది. అలాంటి మనస్తత్వం ఉన్న వ్యక్తితో బంధం కొనసాగించడం కష్టమే" అని పేర్కొన్నారు.అంతేకాకుండా ఇలాంటి మైండ్‌సెట్ ఉన్న వాళ్లతో ఉంటే భవిష్యత్తులో పిల్లలు కూడా అదే విధమైన ఆలోచనలతో పెరుగుతారు. అది నాకు అస్సలు ఇష్టం లేదు. అందుకే విడిపోవడం మంచిదని భావించాను అంటూ తన నిర్ణయానికి కారణాలు వివరించారు. ఈ వ్యాఖ్యలు అభిమానుల్లో చర్చకు దారి తీశాయి. ఇక గత కొద్ది నెలలుగా మృణాల్ ప్రేమ, పెళ్లి వార్తలతో తరచూ హెడ్లైన్స్‌లో నిలుస్తున్నారు. ముఖ్యంగా తమిళ్ స్టార్ హీరో ధనుష్‌తో డేటింగ్‌లో ఉన్నారనే వార్తలు సోషల్ మీడియాలో హల్‌చల్ చేశాయి. ఈ ఇద్దరూ త్వరలోనే వివాహం చేసుకోబోతున్నారన్న ప్రచారం కూడా సాగింది. అయితే ఈ వార్తలను మృణాల్ టీమ్ స్పష్టంగా ఖండించింది. ధనుష్ తనకు మంచి స్నేహితుడే గానీ, అంతకంటే ఏమీ లేదని మృణాల్ తేల్చి చెప్పారు.ఇదే విధంగా టీమిండియా స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్‌తోనూ డేటింగ్ రూమర్స్ వినిపించాయి. ఈ ప్రచారాన్ని కూడా ఆమె సరదాగా తీసుకున్నారు. "ఇలాంటి రూమర్స్ వినడానికి ఫన్నీగా ఉంటాయి. కొంతమంది వార్తలు సృష్టిస్తుంటారు. వాటిని చూసి నవ్వుకుంటాను.

ఇవన్నీ నాకు ఫ్రీ పీఆర్‌లాంటివే" అని చమత్కరించారు.ఇదిలా ఉండగా, మృణాల్ ప్రధాన పాత్రలో నటించిన 'దో దీవానే శహర్ మే' చిత్రం ఈ నెల 20న గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానుంది. ఈ సినిమాకు రవి ఉద్యవర్ దర్శకత్వం వహించగా, సిద్ధాంత్ చతుర్వేది కీలక పాత్రలో నటించారు. ఇప్పటికే విడుదలైన పాటలు, టీజర్ గ్లింప్స్ ప్రేక్షకుల్లో మంచి ఆసక్తిని రేకెత్తించాయి.






# వెంకటేశ్-త్రివిక్రమ్ కాంబోపై పెరుగుతున్న హైప్...

టాలీవుడ్‌లో ఫ్యామిలీ ఎంటర్‌టైనర్లకు చిరునామాగా గుర్తింపు పొందిన విక్టరీ వెంకటేశ్ ప్రస్తుతం కెరీర్‌లో అత్యుత్తమ దశను ఆస్వాదిస్తున్నారు. వయసు పెరుగుతున్నా ఆయన ఇమేజ్‌కి, నటనకు ఏమాత్రం తగ్గుదల లేకుండా వరుసగా ప్రేక్షకులను అలరిస్తుండటం విశేషం. థియేటర్లలోనూ, ఓటీటీలోనూ ఆయన సినిమాలు మంచి స్పందన అందుకోవడంతో వెంకటేశ్ మార్కెట్ మరింత బలపడింది. ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియన్స్‌లో ఆయనకు ఉన్న క్రేజ్ రోజురోజుకూ పెరుగుతుండటంతో నిర్మాతలు కూడా వెంకీతో సినిమాలు చేయడానికి ఆసక్తి చూపుతున్నారు. ఈ నేపథ్యంలో అభిమానులు ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న ఒక క్రేజీ కాంబినేషన్ ఇప్పుడు నిజమవుతోంది. మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో వెంకటేశ్ హీరోగా తెరకెక్కుతున్న తాజా చిత్రం 'ఆదర్శ కుటుంబం – –శాఖ 47' ఇప్పటికే సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. గతంలో 'నువ్వు నాకు నచ్చావ్', 'మల్లీశ్వరి' వంటి హిట్ చిత్రాలకు రైటర్--హీరో కాంబోగా కలిసి పనిచేసిన వీరిద్దరూ ఇప్పుడు డైరెక్టర్--హీరోగా మొదటిసారి చేతులు కలపడం సినిమాపై భారీ అంచనాలు పెంచింది. ఇటీవల విడుదలైన టైటిల్ అనౌన్స్‌మెంట్, ఫస్ట్ లుక్ పోస్టర్ ప్రేక్షకుల్లో ఆసక్తిని రెట్టింపు చేశాయి. అయితే షూటింగ్ ప్రారంభమైన తర్వాత కొన్ని సాంకేతిక మార్పులు చోటుచేసుకున్నాయని ఇండస్ట్రీలో చర్చ జరుగుతోంది. నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదనే ఉద్దేశంతో త్రివిక్రమ్ టెక్నికల్ టీమ్‌పై ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు సమాచారం. సినిమాటోగ్రాఫర్, ఆర్ట్ డైరెక్టర్ మార్పులు జరిగినట్టు టాక్ వినిపిస్తోంది. ముందుగా వేసిన భారీ సెట్‌పై పూర్తిగా సంతృప్తి చెందక కొత్తగా రీడిజైన్ చేయించినట్లు ఫిల్మ్‌నగర్ వర్గాలు చెబుతున్నాయి. ఈ మార్పుల కారణంగా షూటింగ్ షెడ్యూల్‌లో కొంత ఆలస్యం జరిగినప్పటికీ, క్వాలిటీ విషయంలో మాత్రం రాజీ లేకుండా మేకర్స్ ముందుకు వెళ్తున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రాన్ని వచ్చే వేసవిలో విడుదల చేయాలని ఇప్పటికే నిర్మాణ సంస్థ ప్రకటించగా, ఆ డేట్‌ను టార్గెట్‌గా పెట్టుకుని టీమ్ పక్కా ప్రణాళికలతో పని చేస్తున్నట్లు సమాచారం. భారీ సెట్ తిరిగి నిర్మాణం షూటింగ్‌పై ప్రభావం చూపుతుందా అన్న సందేహాలు ఉన్నా, విడుదల విషయంలో మేకర్స్ కాన్ఫిడెంట్‌గా ఉన్నారని టాక్. సినిమాలో హీరోయిన్‌గా శ్రీనిధి శెట్టి నటిస్తుండగా, నారా రోహిత్ కీలక పాత్రలో కనిపించనున్నారు. ఆయన పాత్ర కథలో ప్రత్యేకమైన ట్రాక్‌గా ఉండబోతుందని వినిపిస్తోంది. హారికా అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్‌పై ఎస్. రాధాకృష్ణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌తో పాటు క్రైమ్ ఎలిమెంట్స్ మేళవింపుతో ఈ సినిమా రూపొందుతోందని తెలుస్తోంది.

# వరుణ్ తేజ్ కెరీర్‌కు కీలక మలుపు ..

## అట్లీ కాంబో వార్తలతో పెరిగిన హైప్



మెగా బ్రదర్ నాగబాబు వారసుడిగా 'ముకుంద' సినిమాతో టాలీవుడ్‌లో హీరోగా ఎంట్రీ ఇచ్చిన మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్, మొదటి సినిమాతోనే మంచి గుర్తింపు సంపాదించుకున్నాడు. ఆ తరువాత కూడా మాస్ మూసలో ఇరుక్కుపోకుండా విభిన్న కథలను ఎంచుకుంటూ తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్‌ను నిర్మించుకున్నాడు. కమర్షియల్ సినిమాలతో పాటు ప్రయోగాత్మక కథలను స్వీకరించడం ద్వారా యువ హీరోల్లో తనదైన స్థానాన్ని ఏర్పరుచుకున్నాడు. అయితే గత కొంతకాలంగా వరుస పరాజయాలు ఎదురవ్వడంతో వరుణ్ తేజ్ కెరీర్‌పై ఒత్తిడి పెరిగిందనే అభిప్రాయాలు ఇండస్ట్రీలో వినిపిస్తున్నాయి. మార్కెట్, ఇమేజ్ పరంగా కూడా కొంత ప్రభావం పడిందనే టాక్ నడుస్తోంది.ఇలాంటి పరిస్థితుల్లోనే మళ్లీ సక్సెస్ ట్రాక్‌లోకి రావాలనే సంకల్పంతో వరుణ్ తేజ్ తన తదుపరి ప్రాజెక్ట్‌ల ఎంపికలో మరింత జాగ్రత్తగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. కెరీర్‌ను మలుపుతిప్పే బలమైన హిట్ కోసం ఆచితూచి కథలను పరిశీలిస్తున్నాడని సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా వినిపిస్తున్న ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. కోలీవుడ్ స్టార్ దర్శకుడు అట్లీతో వరుణ్ తేజ్ సినిమా చేయబోతున్నారనే ప్రచారం అభిమానుల్లో కొత్త ఉత్సాహాన్ని రేకెత్తిస్తోంది. 'జవాన్' వంటి భారీ బ్లాక్‌బస్టర్‌తో బాలీవుడ్ బాక్సాఫీస్‌ను షేక్ చేసిన అట్లీ ప్రస్తుతం ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌తో ఓ భారీ ప్రాజెక్ట్‌పై పనిచేస్తున్నాడు. సన్ పిక్చర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రం హాలీవుడ్ స్థాయి విజువల్స్‌తో తెరకెక్కుతోందనే టాక్ ఇప్పటికే ఇండస్ట్రీలో చక్కర్లు కొడుతోంది. ఈ ప్రాజెక్ట్ పూర్తయిన తర్వాత వరుణ్ తేజ్‌తో సినిమా చేయాలని అట్లీ ఆలోచిస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. వరుణ్ కోసం ఇప్పటికే ఓ పవర్‌ఫుల్ కమర్షియల్ యాక్షన్ కథ సిద్ధం చేశారనే ప్రచారం నెట్టింట హాట్ టాపిక్‌గా మారింది. ఈ కాంబినేషన్ నిజమైతే వరుణ్ తేజ్ కెరీర్‌లో ఇదే బిగ్గెస్ట్ టర్నింగ్ పాయింట్ అవుతుందని అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అధికారిక ప్రకటన రాకపోయినా ఈ వార్త వరుణ్ మార్కెట్‌పై మళ్లీ పాజిటివ్ బజ్ తీసుకొచ్చిందని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఇదిలా ఉండగా వరుణ్ తేజ్ ప్రస్తుతం మేర్లపాక గాంధీ దర్శకత్వంలో రూపొందుతున్న 'కొరియన్ కనకరాజు' చిత్రంలో నటిస్తున్నాడు. హారర్ కామెడీ జానర్‌లో, కొరియన్ టచ్‌తో రూపొందుతున్న ఈ సినిమా ఇప్పటికే టైటిల్ గ్లింప్స్‌తో ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది.

# లగ్గానికి టైమొచ్చింది..



రాజేష్ మేరు, నవ్య చిట్యాల జంటగా నటిస్తున్న చిత్రం 'లగ్గం టైం'. ప్రజోత్ కె వెన్నం దర్శకుడు. కె.హిమబిందు నిర్మాత. ఈ నెల 6న విడుదలకానుంది. ఆదివారం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. అంతా కొత్తవాళ్లతో ఈ సినిమా తీశామని, పెళ్లి నేపథ్యంలో ఆద్యంతం వినోదప్రధానంగా సాగుతుందని దర్శకుడు తెలిపారు. ఫీల్‌గుడ్ ఎంటర్‌టైనర్‌గా అందరికి ఆకట్టుకునే సినిమా ఇదని నిర్మాత కె.హిమబిందు తెలిపారు. నెల్లూరు సుదర్శన్, ప్రీతీ సుందర్, ప్రణీత్ రెడ్డి తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: పవన్ గుంటుకు, సంగీతం: పవన్, రచన-దర్శకత్వం: ప్రజోత్ కె వెన్నం.

# నవతరం ప్రేమకథ హైకూ



ఏగన్, ఫెమినా జార్జ్, 'కోర్ట్' ఫేమ్ శ్రీదేవి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తమిళ చిత్రం 'హైకూ' ఆదివారం కేరళలో ప్రారంభమైంది. యువరాజ్ చిన్నస్వామి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని విజయ్ సినిమా హౌస్ పతాకంపై డి.అరుళనందు, మాథ్యూ అరుళనందు నిర్మిస్తున్నారు. వినూత్న కథాంశంతో ప్రతిభావంతులైన సాంకేతిక నిపుణులతో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నామని, నవతరం ప్రేమకథ ఇదని మేకర్స్ తెలిపారు. కంటెంట్‌పై ఉన్న నమ్మకంతో నెట్‌ఫ్లిక్స్ ఈ చిత్ర డిజిటల్ హక్కులను సొంతం చేసుకున్నదని దర్శకుడు తెలిపారు. ఈ చిత్రానికి కెమెరా: ప్రియేష్ గురుస్వామి, సంగీతం: విజయ్ బుల్గానిన్, దర్శకత్వం: యువరాజ్ చిన్నసామి.

# సి.యం కప్ పోటీలో విద్యార్థులు ప్రతిభ కనబరిచారు.గుంజపడుగు హై స్కూల్

**విద్యార్థులను అభినందించిన ప్రధానోపాధ్యాయురాలు**




మంథని ( ప్రశ్న న్యూస్) మంథని మండలస్థాయి క్రీడా పోటీల్లో గుంజపడుగు పాఠశాల విద్యార్థుల విజయ దుందుభి మోగించారు. మంథనిలో నిర్వహిస్తున్న సి.యం కప్ క్రీడాపోటీల్లో గుంజపడుగు విద్యార్థులు ప్రతిభ కనబర్చారు.బాలుర. విభాగంలో కబడ్డీ, ఖోఖో, వాలిబాల్ ల లో మొదటి బహుమతులు, బాలికల విభాగంలో ఖోఖో లో మొదటి బహుమతి, కబడ్డీ, వాలి బాల్ లో ద్వితీయ బహుమతులు పొందార్నునిర్వహించిన అన్ని క్రీడలలో బహుమతి పొంది మండలంలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన గుంజపడుగు విద్యార్థులను, వీరికి శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు సమ్మయ్యను పలువురు ఉపాధ్యాయులను అభినందించారు.

# న్యాయవాద పరిషత్ 2026 వార్షిక క్యాలండర్ ఆవిష్కరణ



నిజామాబాద్(ప్రశ్న న్యూస్) న్యాయవాద పరిషత్ క్యాలండర్ ఆవిష్కరణ న్యాయవాద పరిషత్ 2026 వార్షిక క్యాలండర్ ను పరిషత్ జిల్లా అధ్యక్షుడు మల్లెపూల జగన్మోహన్ గౌడ్,ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి,న్యాయవాదులు రాజ్ కుమార్ సుబేధార్, ఉదయ కృష్ణ, విగ్నేష్, పడిగల వెంకటేశ్వర్, బిట్ల రవి, బండారి కృష్ణనంద్, జయ ప్రకాష్ లోయ తదితరులతో కలిసి సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జగన్, నరేందర్ రెడ్డి మాట్లాడుతూ న్యాయవాదుల ధైనందిన అవసరాలు, వృత్తిలో క్యాలండర్ అవసరం చాలా ఉంటుందని తెలిపారు. వృత్తి పనులకు సమయానికి అనుకూలంగా కార్యాచరణ రూపొందించుకోడానికి దిక్సూచిల నిలుస్తుందని అన్నారు. న్యాయవాదుల కార్యాలయాల్లో చిన్న క్యాలండర్ అమరికగా ఉంటుందని వారు తెలిపారు. జాతీయవాద దృక్పధంతో తయారు చేసిన క్యాలండర్ జాతీయ ఆలోచనలు కల్పిస్తుందని పేర్కొన్నారు

# గ్రామాభివృద్ధి దిశగా సర్పంచ్ కనుకయ్య ప్రత్యేక చొరవ



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలం విలాసాగర్ గ్రామ సర్పంచ్ ఏనుగుల కనుకయ్య సోమవారం జిల్లా ఈఈని మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా విలాసాగర్--కొదురుపాక రహదారి సమస్యను ఆయన ఈఈ దృష్టికి తీసుకెళ్లారు. రోడ్డు పరిస్థితుల వల్ల గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించి, తక్షణ పరిష్కారం కోరారు. దీనిపై స్పందించిన ఈఈ సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రభుత్వోద్యోగి ఏనుగుల ఆశాలు కూడా వారి వెంట ఉన్నారు.

# ఆర్యవైశ్యులే దేశ ఆర్థిక వెన్నెముక: శ్రీధర్‌బాబు




శేర్లింగంపల్లి(ప్రశ్న న్యూస్) ఆర్యవైశ్యులు ఒక కమ్యూనిటీ మాత్రమే కాకుండా దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలాంటివారని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన ఆలిండియా ఆర్యవైశ్య ఇండస్ట్రియలిస్ట్ ఫోరం సిల్వర్ జూబ్లీ సదస్సులో ఆయన పాల్గొన్నారు.దేశంలో మార్కెట్ భావన పుట్టకముందే వ్యాపార సామ్రాజ్యాలను నిర్మించిన అసలైన ఎంటర్‌ప్రెన్యూర్స్ ఆర్యవైశ్యులేనని మంత్రి పేర్కొన్నారు. టెక్నాలజీ ఇప్పుడు అవసరమైందని, ఏఐ, ఆటోమేషన్ వంటి సాంకేతికతలు సంప్రదాయ వ్యాపారాలకు దోహదపడతాయని తెలిపారు.'లోకల్ ప్రొడక్షన్ టు గ్లోబల్ డామినేషన్' లక్ష్యంగా తెలంగాణను అభివృద్ధి చేస్తామని, 'మేడ్ ఇన్ తెలంగాణ' ట్యాగ్‌ను అంతర్జాతీయ మార్కెట్‌లో క్వాలిటీ బెంచ్‌మార్క్‌గా మార్చడమే ప్రభుత్వ ధ్యేయమని శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు.

# గందరగోళంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు

**కౌన్సిలర్లుగా పోటీ చేసే అభ్యర్థులు ఎవరో తేల్చుకోలేని వైనం.**

**అధినేత ఆశీస్సులను పొందడానికి ఇళ్ల చుట్టూ ప్రదక్షిణాలు.**

**పార్టీ అధికారంలో, అధినేత మంత్రిగా ఉండడంతో నోరు మెదపలేని పరిస్థితి.**

మంథని ( ప్రశ్న న్యూస్) పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపాలిటీలో విచిత్ర పరిస్థితుల్లో నెలకొన్నాయి. ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ఖరారు చేసి బీఫార్మ్స్ సైతం అందించిన నేపథ్యంలో అధికార పార్టీకి సంబంధించిన అభ్యర్థులు ఎవరో తేల్చుకోలేని పరిస్థితి నెలకొంది. అధికార కాంగ్రెస్ నుండి టికెట్ ఆశించిన నేతలు అందరూ నామినేషన్లు వేసి బీఫామ్ తమకే అంటే తమకే వస్తుందంటూ ఎవరికి వారు పోటాపోటీగా ప్రచారాలను సాగిస్తున్నారు. ఇప్పటికే చాలామంది నాయకులు ఆర్థికంగా బలపడడానికి తమకున్న కాస్త కూసో వ్యవసాయ భూములను ప్లాట్లను అమ్మకాలకు సైతం పెట్టి ఆర్థిక శక్తిని కూడగట్టుకుంటున్నారు. అయినప్పటికీ అవినీతి మదిలో ఏముందో తెలుసుకోలేని పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. పార్టీ తరపున టికెట్ వస్తుందని ఆశలతో ఆశలను అమ్మటానికి పెడుతున్నామని ఒకవేళ టికెట్ రాణి పక్షంలో ఉన్న ఆధారాలను సైతం కోల్పోవాల్సిన దుస్థితి ఏర్పడుతుందని లోలోపల మదన పడుతున్నారట. అన్ని బాగానే ఉన్నా అధినేత పెట్టిన షరతులను సైతం బహిరంగంగా విమర్శించలేక దిక్కుతోచని పరిస్థితుల్లో బిక్కుబిక్కు అంటున్నారు. ఇటీవల మున్సిపాలిటీకి సంబంధించిన నాయకులు అందరితో సమావేశాన్ని ఏర్పాటు చేసిన మంత్రి. పార్టీ కోసం ప్రతి ఒక్కరు కష్టపడాలని టికెట్ పొందిన వారిని గెలిపించుకొని తీరేలా ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పనిచేయాలని సూచించడంతో ఎన్ని రోజులు ఉప్పు నిప్పులా ఉన్న ఒకే వార్డు



సంబంధించిన అభ్యర్థులు ఒకరికి ఒకరు ఏ విధంగా సహకరించుకుంటారనేది ప్రశ్నార్థకంగా మారింది. దీనికి తోడు గతంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అభ్యర్థులుగా పోటీ చేసిన వారి నుండి చెక్కులు తీసుకొని తమను భయభ్రాంతులకు గురి చేస్తున్నారంటూ కొంతమంది నాయకులు బహిరంగంగానే విమర్శలు చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు సైతం నామినేషన్లు వేసిన కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన అభ్యర్థుల అందరి దగ్గర నుండి విత్ డ్రా ఫారం మీద సంతకాలు చేయించడం తో నామినేషన్లు వేసిన ప్రతి నాయకుడు కక్క లేక మింగలేక తమలో తాము కుదిలిపోతున్నారట. టికెట్ రాకుంటే ఇండిపెండెంట్గా నైనా బరిలో దిగుదమనకున్న నాయకులకు అధినేత ఇచ్చిన షాక్ తో ఏం చేయాలో అర్థం కాని పరిస్థితి నెలకొంది. అధినేత ఆశీస్సులు పొంది కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా ముందుకొచ్చే వారు ఎవరో..టికెట్ ఆశించి భంగపడి తమ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడం కోసం కష్టపడే వారెవరో వేచి చూడాలి.

# నాసా ప్రాజెక్ట్ లో ప్రతిభ కనబరిచిన నారాయణ విద్యార్థులు

తార్నాక(ప్రశ్న న్యూస్) తార్నాక నారాయణ పాఠశాలలోని విద్యార్థులు నాసా ప్రాజెక్టు చేసి అంతర్జాతీయ స్థాయిలో రెండవ స్థానంలో ఎంపికయ్యారు. అంతర్జాతీయ అంతరిక్ష సంస్థ వారు స్థాపించిన ప్రాజెక్టులో తార్నాక నారాయణ పాఠశాలలోని విద్యార్థులు వారి ప్రతిభను, మేధాశక్తిని ఉపయోగించి మార్స్ మీల్ మేకర్స్ అనే ప్రాజెక్టును చేశారు. ఈ ప్రాజెక్టు భవిష్యత్తులో భూమి అంతరించిన తరువాత అలాంటి భూమికి సంబంధించిన కుజ గ్రహంపై మనుషులు జీవించడానికి వారి ఆహారపు అలవాట్లు, వారి శరీరాలకు ఏ ఆహారం తీసుకుంటే వారు ఆరోగ్యంగా ఉంటారు అనే విషయం తోపాటు అక్కడి ఉష్ణోగ్రతకు మానవుల శరీరాలు తట్టుకోగలుగుతారా అంశం పై ప్రాజెక్టు చేసి శాస్త్రవేత్తలకు పంపించగా వారు ఆ ప్రాజెక్టును పరిశీలించి తార్నాక విద్యార్థులను రెండవ స్థానంలో ఎంపిక చేశారు. ఈ ప్రాజెక్టు చేయడానికి విద్యార్థులకు ఆర్ డి.హెడ్. మనోహర్, కో-ఆర్డినేటర్. ఆజాద్, జీవశాస్త్రం ఉపాధ్యాయులు కృష్ణ, అమూల్యగారు విద్యార్థులకు ఎన్నో మెలకువులను చెప్పివారిని అగ్రస్థానంలో ఉండేలా చేశారు. ఈ విజయాన్ని సాధించినందుకు పాఠశాల జీఎం గోపాల్రెడ్డి, ఏజీఎం బాల పరమేశ్వరావు లు మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే అంతరిక్షంలో జరిగే మార్పులను కనుగొని భవిష్యత్తు ఎలా ఉంటుందో వారి ప్రాజెక్టుల ద్వారా చేసి అంతర్జాతీయ స్థాయిలో 2వ స్థానంలో ఉండడం ఎంతో గర్వకారణం అన్నారు. ప్రిన్సిపాల్ పర్వీన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అంతర్జాతీయ స్పేస్ సెటిల్మెంట్ డిజైన్ పోటీలను నిర్వహిస్తున్నారని, గత సంవత్సరం కూడా అంతర్జాతీయ స్థాయిలో రెండవ స్థానంలో ఉన్నామని తెలిపారు. ఈ సంవత్సరం కూడా రెండవ స్థానంలో రావడం మేము ఎంతగానో గర్వించదగ్గ విషయం అన్నారు. విద్యార్థులు జలాల్ అబ్దుల్, తేజ వర్ధన్, అద్వైత్, నాగ హేమంత్, శ్రీ గణేష్,



హసీబ్,ఎండీ జాహీరుద్దీన్, ఆయుష్ గోసామి ఈ విద్యార్థులు విజయాన్ని సాధించారని వారికి శుభాకాంక్షలు తెలిపారు. వీరు ఈ విజయం సాధించడానికి చేయుతనందించిన ఉపాధ్యాయులను అభినందించారు.

# "మన ఇందూర్ మన మేయర్ " అన్న నినాదంతో బీజేపీ అభ్యర్థులకు మార్గదర్శకం

నిజామాబాద్(ప్రశ్న న్యూస్) ఇందూర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థులకు స్పష్టమైన మార్గదర్శకాలు నాయకులూ ఇచ్చారు. పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభ్యర్థులంతా ఐక్యంగా పనిచేస్తే ఇందూర్‌లో ఘన విజయం ఖాయం అని ఈ సందర్భంగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ స్పష్టం చేసారు. గత రెండు సంవత్సరాలుగా నేను ఎమ్మెల్యేగా ఇందూర్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న కాలంలో, నగర అభివృద్ధి కోసం సుమారు రూ.130 కోట్ల నిధులను తీసుకొచ్చారు.ఇటీవలి కాలంలో టియూఎఫ్ఐడిసి ద్వారా ప్రతి డివిజన్‌కు రూ.1 కోటి చొప్పున అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.డివిజన్ కి కోటి రూపాయల నిధులతో సమగ్ర అభివృద్ధి పనులు జరగబోతున్నాయి. రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం వంటి మౌలిక వసతులు అభివృద్ధికి ఈ నిధులు ఉపయోగించబోతున్నాం.అలాగే మున్సిపల్ కార్పొరేషన్ నిధుల ద్వారా రూ.23 కోట్లతో నిధులు మంజూరు చేయించడం జరిగింది.రానున్న ఇందూర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో మేయర్ పదవి ఈసారి తప్పకుండా భారతీయ జనతా పార్టీదేనని ధీమా వ్యక్తం చేసారు. ఇందూర్ నగరంలో నిర్వహించిన అన్ని సర్వేలు పూర్తిగా బీజేపీకి అనుకూలంగా ఉన్నాయని ఈ సందర్భంగా వెల్లడించారు.ఇందూర్ ప్రజలు అభివృద్ధి, పారదర్శక పాలనకు మద్దతుగా నిలుస్తున్నారని, అందుకే "మన ఇందూర్ మన మేయర్ " అన్న నినాదం ప్రజల్లో నిజమై నిలుస్తోంది అని తెలిపారు. ఇది కేవలం నినాదం మాత్రమే కాదు, ఇది ఇందూర్ ప్రజల మనసులోని వాస్తవ స్వరం అని పేర్కొన్నారు. రేపటి నుండి పూర్తిస్థాయిలో అర్బన్ ఎమ్మెల్యే ర్యాలీలు, ఇంటింటి




ప్రచారం, ద్వారా ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు.

# వేసవికి ముందే నీటి సమస్యలపై అప్రమత్తమైన అధికారులు

**- నీలోజిపల్లి లో ఎంపిఓ, మిషన్ భగీరథ ఏఈ క్షేత్రస్థాయి పర్యటన**

బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలం నీలోజిపల్లి గ్రామంలో వేసవి కాలంలో నీటి ఎద్దడి లేకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించే దిశగా అధికారులు చర్యలు ప్రారంభించారు. సోమవారం మండల పంచాయతీ అధికారి (ఎంపిఓ) శ్రీధర్, మిషన్ భగీరథ ఏఈ అభిషేక్ రావుతో కలిసి గ్రామంలో క్షేత్రస్థాయిలో పర్యటించారు.ఈ సందర్భంగా గ్రామంలోని తాగునీటి వనరులు, పైపులైన్ల పరిస్థితి, సరఫరాలో ఉన్న లోపాలపై సమీక్ష నిర్వహించారు. గ్రామ సర్పంచ్ అనుముల భాస్కర్ గ్రామంలో



నెలకొన్న నీటి సమస్యలను అధికారులకు వివరించి, పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడతామని అధికారులు హామీ ఇచ్చారు.

# జిహెచ్ఎంసి స్టాండింగ్ కౌన్సిల్‌లో అవినీతి దందా.?

**- కోర్టు స్టేలు ఉన్న అక్రమ నిర్మాణాలపై ఏళ్లుగా కౌంటర్లు లేవు**

**- అధికారుల నిర్లక్ష్యమా.? లేక కుమ్మక్కేనా.?**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) జిహెచ్ఎంసి లో స్టాండింగ్ కౌన్సిల్ వ్యవహారం ఇప్పుడు తీవ్ర విమర్శలకు గురవుతోంది. కోర్టుల్లో స్టేలు పొందిన అనేక అక్రమ నిర్మాణాలపై సంవత్సరాలుగా కౌంటర్లు దాఖలు చేయకపోవడం వెనుక భారీ అవినీతి దందా నడుస్తోందా.? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నగరవ్యాప్తంగా అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటామని చెప్పే జిహెచ్ఎంసి ఉన్నత అధికారులు కోర్టుల్లో కౌంటర్ కూడా దాఖలు చేయకుండా ఎందుకు మౌనం వహిస్తున్నారన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. స్టేలు వచ్చిన కేసుల్లో స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు కనీసం కౌంటర్ అఫిడవిట్లు కూడా దాఖలు చేయలేదన్న ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. కొన్ని సంవత్సరాలుగా కౌంటర్ కూడా వేయడం లేదంటే స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు, టౌన్ ప్లానింగ్ ఏసీపి లు కుమ్మక్కై అవినీతి దందా అంతర్గతంగా సాగిస్తున్నారని ఆరోపణలు వస్తుంటే మరి డిప్యూటీ కమిషనర్లు జోనల్ కమిషనర్లు జిహెచ్ఎంసి కమిషనర్ ఎందుకు దీనిపై సీరియస్ యాక్షన్ తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఈ ఆరోపణలు నిజం చేసేలా టౌన్ ప్లానింగ్ అధికారుల, స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుల వ్యవహారం సాగుతోంది మరి దీనిపై జిహెచ్ఎంసి ఉన్నత అధికారులు మౌనం ఎందుకు వహిస్తున్నారు.?




### న్యాయవాదులతో కుమ్మక్కా.?

అక్రమ నిర్మాణాలకు స్టేలు తెచ్చిన కొంతమంది ప్రైవేట్ న్యాయవాదులతో జిహెచ్ఎంసి స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు కుమ్మక్కయ్యారన్న ఆరోపణలు స్థానికంగా చర్చకు వస్తున్నాయి. కావాలని కౌంటర్ వేయకపోవడం వల్లే స్టేలు ఏళ్ల తరబడి కొనసాగుతున్నాయని, దాంతో అక్రమ నిర్మాణదారులకు లబ్ధి చేకూరుతోందని దానితో జిహెచ్ఎంసి నియమ నిబంధనలు అంటే ప్రజలలో చులకన భావం ఏర్పడుతుందని ప్రభుత్వాన్ని నిబంధనలు ఇంతేనా అన్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు.

### జిహెచ్ఎంసిలో ఉంటూ జిహెచ్ఎంసికె మోసం.?

జిహెచ్ఎంసికి చట్టపరంగా ప్రాతినిధ్యం వహించాల్సిన స్టాండింగ్ కౌన్సిల్, అదే సంస్థ ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరిస్తోందా.? అందుకోసమే కోర్టు స్టే లను నిర్లక్ష్యంగా వదిలివేయడం జరుగుతుందనే అనుమానాలు వెల్లువెత్తుతున్నాయి. కోట్ల విలువైన ప్రభుత్వ భూములు, రోడ్లపై అక్రమ నిర్మాణాలు, అక్రమ అంతస్తులు, అక్రమ షెడ్లు, అక్రమ సెల్లార్లు నిలబడిపోవడానికి ఈ నిర్లక్ష్యమే కారణమా.? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. సర్కిల్ నుండి ప్రధాన కార్యాలయం వరకు జరుగుతున్న ఈ అంతర్గత అవినీతి దందాపై డిప్యూటీ కమిషనర్లకు, జోనల్ కమిషనర్లకు, జిహెచ్ఎంసి కమిషనర్ కు తెలియదా.? చాలా అక్రమ నిర్మాణాలలో స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు సంవత్సరాలుగా ఒక్క కౌంటర్ కూడా దాఖలు కాలేదంటే ఇంత బాధ్యతారాహిత్యమా.? లేక అవినీతి ఆరోపణలు వాస్తవమా.?

### జిహెచ్ఎంసి కమిషనర్‌కు ఇది తెలియదా.?

డిప్యూటీ కమిషనర్లు, జోనల్ కమిషనర్లు ఎందుకు పర్యవేక్షణ చేయలేదు.? లీగల్ సెల్(మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్) పనితీరుపై ఎందుకు సమీక్ష జరగలేదు.?
అనే అనేక ప్రశ్నలు ప్రజల నుంచి వస్తున్నాయి.

### మున్సిపల్ స్టాండింగ్ నిర్లక్ష్యంపై విచారణ కోరుతున్న చేయించాలి..

మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ పాత్ర(లీగల్ సెల్) పని తీరుపై స్వతంత్ర విచారణ జరిపించాలని, కావాలని కౌంటర్లు వేయని కేసులన్నింటిపై బాధ్యత నిర్ణయించాలని నగరవాసులు డిమాండ్ చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలను కాపాడుతున్న అధికారులపై చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో గ్రేటర్ హైదరాబాద్ అక్రమ నిర్మాణాల హైదరాబాద్ గా మారుతుందని హెచ్చరిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం జిహెచ్ఎంసి అవినీతిపై చర్యలు తీసుకుంటుందా.? లేక కౌంటర్ వేయని అనేక ఫైళ్ల మధ్యే నిజం సమాధి చేస్తుందా.? వేచి చూడాలి.

# పగలు ప్రచారం... రాత్రి మంతనాలు

**- కుల పెద్దలతో సంప్రదింపులు**

**- సామాజిక వర్గాల వారీగా సమావేశాలు**

**- గెలుపే లక్ష్యంగా విస్తృత ప్రయత్నాలు**

**- ముందస్తుగా హామీలు, నజరానాలు**

మేడ్చల్( ప్రశ్న న్యూస్) పురపాలక పోరు జోరందుకున్నది. ఇప్పటికే పురపాలక ఎన్నికలకు నామినేషన్ల పర్వం ముగిసింది. ఎల్లంపేట పురపాల సంఘం పరిధిలోని ఆయా వార్డుల్లో వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తల సందడి కొనసాగుతోంది. ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు, మద్దతు ఇస్తున్న నాయకులతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను కలుస్తున్నారు. పగలు ప్రచారం చేస్తూనే, రాత్రి వేళ మంతనాలలో నిమగ్నమవుతున్నారు. విజయమే లక్ష్యంగా ముందస్తు ప్రణాళికలను సిద్ధం చేసుకుంటున్నా రు. తమ అనుచరుల్లో ముఖ్యులను రంగంలోకి దించి, ఓటర్లను ఆకర్షించేందుకు యత్నిస్తున్నారు. సామాజిక వర్గాల వారీగా మద్దతు కూడగట్టడంలో తలమునకలు అవుతున్నారు. అందుకు కుల పెద్దలను సంప్రదిస్తున్నారు. పోలింగ్ బూత్ల వారీగా ఉన్న ఓట్లను సామాజికవర్గాల వారీగా ఓటర్ల మద్దతు కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. గెలుపు ఓటములపై ప్రభావం చూపించే పోలింగ్ బూత్లపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. అందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసుకుంటున్నారు. కుల సంఘాల్లో జిల్లా స్థాయి పదవుల్లో ఉన్న వారిని మచ్చిక చేసుకునే పనిలో పడ్డారు.

### పలకరింపులు.. సంప్రదింపులు

ప్రధాన పార్టీలకు చెందిన అభ్యర్థులు కులాలు, మతాల వారీగా ఓటర్లను గుర్తించి ఆయా వర్గాలకు చెందిన పెద్దలతో మంతనాలు సాగిస్తున్నారు. సమయం దొరికినప్పుడల్లా ఫోన్లు చేసి, ఆప్యాయంగా పలుకరిస్తూ మద్దతు కోరుతున్నారు. స్థానిక




సమస్యలు, భవిష్యత్తులో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను ప్రస్తావిస్తున్నారు. తమను గెలిపిస్తే సమస్యలు పరిష్కరిస్తామని, అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇస్తామని భరోసా ఇస్తున్నారు.

అయితే ప్రస్తుతం పోటీలో ఉండే అభ్యర్థులు అనుచరుల విషయంలో కొంత సందిగ్ధానికి గురవుతున్నారు. ఉదయం ఓ అభ్యర్థికి మద్దతు ఇస్తూనే, రాత్రి వేళ మరో అభ్యర్థితో కలిసి కాలనీల్లో పర్యటిస్తున్నారు. మీకే ఓట్లు వేయిస్తామంటూ చెప్తూ వారితో మమేకం అవుతున్నా రు. ఒక్కక్కరిగా కాకుండా కొంత మందిని వెంటేసుకు వెళ్తున్నారు.

వారిని బుజ్జగించి, తమ వెంటే ఉండేలా చూసుకునేందుకు అభ్యర్థులు తంటాలు పడుతున్నారు. తీరా ఎన్నికల వేళకు ఎవరు ఎవరికి మద్దతుగా నిలుస్తారో, విజయానికి సహకరిస్తారో తెలియక సతమతం అవుతున్నారు. మొత్తానికి ఎల్లంపేట పురపాలక సంఘం పరిధిలోని వార్డుల్లో రాజకీయ వేడి రాజుకున్నది.

# భారత్ కు శుభవార్త చెప్పిన ట్రంప్

**- టారిఫ్ లు 25 శాతం నుంచి 18 శాతానికి తగ్గింపు**



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ పై టారిఫ్ ల విషయంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. భారత్ పై ఇంతకుముందు విధించిన ప్రతీకార టారిఫ్ లను 25 శాతం నుంచి 18 శాతానికి తగ్గిస్తున్నట్టు ప్రకటించారు. ఈ మేరకు తన సొంత సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్ లో పోస్టు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీతో ఫోన్ కాల్ ద్వారా మాట్లాడిన అనంతరం ఈ ప్రకటన వెలువడడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇంతకీ ట్రంప్ తన ప్రకటనలో ఏమని పేర్కొన్నారంటే "ఈ ఉదయం (అమెరికా కాలమానం ప్రకారం) భారత ప్రధాని నరేంద్ర మోదీతో మాట్లాడడాన్ని గౌరవంగా భావిస్తున్నాను. మోదీ నా గొప్ప స్నేహితుల్లో ఒకరు. ఆయన భారత్ లో అత్యంత శక్తిమంతమైన నేత. మేం ఇవాళ ఫోన్ కాల్ లో చాలా విషయాలు మాట్లాడుకున్నాం. వాణిజ్యం, రష్యా–ఉక్రెయిన్ యుద్ధం ముగింపు తదితర అంశాలు చర్చకు వచ్చాయి. రష్యా నుంచి చమురు కొనుగోలు నిలిపివేసేందుకు మోదీ అంగీకరించారు. అమెరికా నుంచి, దాంతో పాటే వెనెజువెలా నుంచి అత్యధికంగా చమురు కొనుగోలు చేసేందుకు ఆసక్తి కనబరిచారు. ఈ నిర్ణయం ఉక్రెయిన్ సంక్షోభానికి ముగింపు పలుకుతుందని ఆశిస్తున్నాను. ప్రతి వారం వేలమంది చనిపోతున్న ఆ యుద్ధానికి ఈ నిర్ణయం చరమగీతం పాడుతుందని అనుకుంటున్నాను. మోదీతో స్నేహం, గౌరవం ఇవన్నీ కాకుండా, ఆయన విజ్ఞప్తి మేరకు అమెరికా–భారత్ మధ్య వాణిజ్య ఒప్పందానికి ఆమోదం తెలిపాం. ఇది తక్షణమే అమల్లోకి వస్తుంది. ఇప్పటివరకు అమల్లో ఉన్న 25 శాతం టారిఫ్ లు 18 శాతానికి తగ్గుతాయి. అదే సమయంలో భారత్ వైపు నుంచి కూడా టారిఫ్ లు తగ్గుతాయనుకుంటున్నాను. దాంతోపాటే, పూర్తి పన్ను రహిత వాణిజ్యానికి ద్వారాలు తెరుచుకుంటాయని ఆశిస్తున్నాను. అమెరికా తయారీ వస్తువుల కొనుగోలు పట్ల కట్టుబడి ఉంటారని ప్రధాని మోదీ మాటిచ్చారు. ఈ వాణిజ్యం దాదాపు 500 బిలియన్ డాలర్ల వరకు ఉండొచ్చు. ఇందులో ఇంధనం, టెక్నాలజీ, వ్యవసాయం, బొగ్గు తదితర ఉత్పత్తులు ఉన్నాయి. భారత్ తో అమెరికా అద్భుతమైన సంబంధాలు మరింత దృఢంగా ముందుకు వెళతాయి. నేను, ప్రధాని మోదీ ఈ ఒప్పందానికి ఓ రూపం కల్పించాం, ఇంతకుమించి ఎక్కువగా చెప్పలేం" అంటూ ట్రంప్ తన పోస్టులో పేర్కొన్నారు.

# బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు జైలు శిక్ష

**- రెండు వేర్వేరు అవినీతి కేసుల్లో శిక్ష ఖరారు**



ఢాకా (ప్రశ్న న్యూస్) బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు అక్కడి కోర్టు పదేళ్ల జైలు శిక్ష విధించింది. రెండు వేర్వేరు అవినీతి కేసుల్లో ఆమెతో పాటు కుటుంబ సభ్యులకు జైలు శిక్ష విధించింది. రాజుక్ న్యూ టౌన్ ప్రాజెక్టుకు సంబంధం ఉన్న ప్లాట్ల కేటాయింపులో అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ కేసుకు సంబంధించి షేక్ హసీనాతో పాటు ఆమె బంధువులపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఢాకాలోని కోర్టు–4కు చెందిన ప్రత్యేక జడ్జి రాబిల్ ఆలమ్ ఈ కేసులో తీర్పును వెలువరించారు. షేక్ హసీనాకు ఒక్కో కేసులో ఐదేళ్ల చొప్పున మొత్తం పదేళ్ల జైలు శిక్ష విధించారు. షేక్ హసీనా మేనల్లుడు రద్వాన్ ముజిబ్ సిద్ధిక్, మేనకోడళ్లు తులిప్ రిజ్వానా సిద్ధిక్, అజ్మినా సిద్ధిక్‌లకు కూడా ఈ అవినీతి కేసుల్లో శిక్ష పడింది. ముజిబ్ సిద్ధిక్‌కు నాలుగేళ్లు, మేనకోడళ్లకు ఏడేళ్ల చొప్పున శిక్ష విధించారు. రాజుక్ న్యూ టౌన్ ప్రాజెక్టు కేసులో సరెండర్ అయిన ఖుర్షీద్ ఆలమ్‌కు ఏడాది జైలు శిక్ష విధించారు. నిందితులందరికీ జరిమానా కూడా విధించారు. జరిమానా కట్టని పక్షంలో అదనంగా ఆరు నెలలు జైలు జీవితాన్ని అనుభవించాలని ఆదేశించారు.

# బీజేపీ, డీఎంకే పార్టీలపై నటుడు విజయ్ తీవ్ర విమర్శలు

**- డబ్బా ఇంజిన్ రిపేర్ ఇంజిన్లు అంటూ ఎద్దేవా**



చెన్నై (ప్రశ్న న్యూస్) బీజేపీ, డీఎంకే పార్టీలు డబ్బా ఇంజిన్, రిపేర్ ఇంజిన్‌లు అయితే తమ పార్టీ మాత్రమే టాప్ ఇంజిన్ అని టీవీకే పార్టీ అధ్యక్షుడు, ప్రముఖ తమిళ నటుడు విజయ్ అన్నారు. తమిళగ వెట్రి కజగం (టీవీకే) మూడవ వార్షికోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తమ టాప్ ఇంజిన్‌తో ఆ పార్టీలకు పోలిక లేదని అన్నారు. తమ పార్టీ తమిళ ప్రజల కన్నీళ్లు తుడుస్తుందని, వారి కష్టాలను తీరుస్తుందని అన్నారు. తమిళనాడులో బీజేపీ కొన్ని పార్టీలతో కూటమిగా కొనసాగుతోందని విమర్శించారు. డీఎంకేను, వివిధ పార్టీలతో కూడిన కూటమిని ఓడించడం టీవీకే పార్టీకి మాత్రమే సాధ్యమని ఆయన అన్నారు. డీఎంకే ఒంటరిగా పోటీ చేసినా, కూటమిగా వచ్చినా ఎదుర్కొనే సత్తా టీవీకేకు ఉందని అన్నారు. తమిళనాడులో డీఎంకే తమ రాజకీయ ప్రత్యర్థి అని ఆయన స్పష్టం చేశారు. నాడు ప్రజల కన్నీళ్లు తుడిచేందుకు ఎంజీఆర్ ఏఐఏడీఎంకేను స్థాపించారని పేర్కొన్నారు. ఎన్నికల్లో గెలిచిన అనంతరం కూడా నాడు ఎంజీఆర్‌ను అవమానించారని గుర్తు చేశారు. అలా కొంతమంది చేస్తారని విమర్శించారు. తాము డీఎంకేను ప్రశ్నిస్తాం, వ్యతిరేకిస్తామని స్పష్టం చేశారు. టీవీకేకు ఒంటరిగా పోటీ చేసి గెలిచే సత్తా ఉందని అన్నారు. కాగా, టీవీకే పార్టీ ఆవిర్భవించి మూడు సంవత్సరాలు పూర్తి చేసుకుంది. త్వరలో తన మొదటి ఎన్నికలను ఎదుర్కోవడానికి సిద్ధమవుతోంది.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588